అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, ఛైటెన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :296 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శనివారం- 09 - మే - 2026

## ఈ-ఫైళ్ల పరిష్కారంలో అచ్చెన్నాయుడు నెంబర్ వన్



పాలనలో సాంకేతికతను జోడిస్తున్న ఏపీ ప్రభుత్వం

ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

అచ్చెన్నాయుడి పనితనాన్ని ప్రశంసించిన చంద్రబాబు

అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలనలో సాంకేతికతను జోడించి, ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగాన్ని పెంచడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఈ-ఫైళ్ల పరిష్కారంలో చూపిన చొరవ ఒక సరికొత్త రికార్డుకు దారితీసింది. గతంలో ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌కు సగటున 5 గంటల సమయం పట్టేది. అయితే, మంత్రి అచ్చెన్నాయుడు తన శాఖకు సంబంధించిన ఫైళ్లను అత్యంత వేగంగా పరిశీలించి, మిగతా..2లో

## బీఆర్ఎస్ ప్రభుత్వం లిఫ్ట్ విధానం ఎంచుకోవడం వల్ల రాష్ట్రంపై భారం పడింది



తుమ్మిడిహట్టి ద్వారా గ్రావిటీ ద్వారా నీరు అందించే అవకాశం ఉందన్న జూపల్లి

దాన్ని పక్కన పెట్టి కాళేశ్వరంను ఎంచుకున్నారని విమర్శ

మేడిగడ్డ నిరుపయోగంగా మారిందని వ్యాఖ్య

హైదరాబాద్ : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న తెలంగాణ పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రధానంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన సాగునీటి విధానాలపై విమర్శలు గుప్పించారు. సహజసిద్ధమైన ప్రవాహం (గ్రావిటీ) ద్వారా నీటిని అందించే అవకాశమున్న తుమ్మిడిహట్టిని పక్కన పెట్టి, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా విద్యుత్ ఖర్చుతో కూడిన 'లిఫ్ట్' విధానాన్ని ఎంచుకోవడం వల్ల రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడిందని ఆయన మండిపడ్డారు. 2008లో వైసీపీ హయాంలో 16 లక్షల ఎకరాల లక్ష్యంతో ప్రారంభమైన మిగతా..2లో

## కరీంనగర్ ఘటనపై డీజీపీకి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు



- డీజీపీ సీవీ ఆనంద్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిశారు.
- కరీంనగర్‌లో మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంతో పాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనంపై బీజేపీ కార్యకర్తల దాడి అంశంపై డీజీపీకి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు.

హైదరాబాద్, మే 8: రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలపై డీజీపీకి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. కరీంనగర్‌లో నిన్న(గురువారం) మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంతో పాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనంపై బీజేపీ కార్యకర్తలు దాడి చేసిన విషయం తెలిసిందే.

# దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తా

- దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.
- కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ఉద్ఘాటించారు.



వికారాబాద్, మే 8 : దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. ఈరోజు (శుక్రవారం) వికారాబాద్ జిల్లాలోని కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల మిగతా..2లో

## ప్రధాని మోదీ పర్యటనతో తెలంగాణలో బీజేపీ మరింత బలోపేతం

- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మరోసారి మండిపడ్డారు.
- తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంపై వీరిద్దరికి అవగాహన లేనట్లు ఉందన్నారు.



హైదరాబాద్, మే 08: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మరోసారి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి మిగతా..2లో

## ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయి.. అడ్డదారులు తొక్కొద్దు

- వరంగల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించిన ప్రభుత్వం
- యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దన్న కొండా సురేఖ
- ఎన్ని ప్రయత్నాలు విఫలమైనా ఉద్యోగ ప్రయత్నాలు ఆపొద్దన్న కడియం కావ్య



హైదరాబాద్: వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, మిగతా..2లో

## గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు ఉన్నది బీజేపీ ప్రభుత్వాలే



- టీఎంసీ హింసా రాజకీయాలకు బంగాల్ ప్రజలు చరమగీతం పాడారు
- బీజేపీ విజయాన్ని శ్యామాప్రసాద్ ముఖర్జీకి అంకితం ఇస్తున్నాం
- బంగాల్‌లో అనేక మంది బీజేపీ కార్యకర్తల ప్రాణాలు కోల్పోయారు- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

ఢిల్లి : బెంగాల్‌లో ప్రధాని మోదీ నేతృత్వంలో అసాధారణ విజయం సాధించామని

## తమిళనాట తొలగిన అనిశ్చితి- విజయ్ కు కమ్యూనిస్టులు, వీసీకే మద్దతు!

- ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్ సిద్ధం
- మ్యాజిక్ నంబర్ సాధించిన టీవీకే
- గవర్నర్ ను కలిసేందుకు సంసిద్ధం!



ఢిల్లి : తమిళనాడు రాజకీయాలు మరింత రసవత్తరంగా మారుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ టీవీకేకు మద్దతు ప్రకటించగా, తాజాగా వీసీకే, సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీలు కూడా సపోర్టు చేస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో తమిళనాడులో నెలకొన్న రాజకీయ అనిశ్చితికి తెరపడనుంది.

### మ్యాజిక్ ఫిగర్ సాధించిన విజయ్

గత కొన్ని రోజులుగా తమిళనాడులో రాజకీయ అనిశ్చితి కొనసాగుతోంది. విజయ్ తన తొలి అసెంబ్లీ ఎన్నికల్లోనే (108) సీట్లు సంపాదించుకున్నారు. కానీ ప్రభుత్వ ఏర్పాటుకు 118 సీట్లు అవసరం. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ (5సీట్లు) , డీఎంకే నుంచి విడిపోయి విజయ్ పార్టీకి మద్దతు ఇచ్చింది. కానీ మ్యాజిక్ ఫిగర్ సాధించడానికి ఇది సరిపోలేదు. ఈ నేపథ్యంలో గవర్నర్ టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు ససేమిరా అన్నారు. దీనితో రాజకీయ అనిశ్చితి ఏర్పడింది. మరోవైపు డీఎంకే, ఏఐఏడీఎంకే కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తాయనే ఊహాగానాలు వెలువడ్డాయి. దీనితో పరిస్థితి మరింత రసవత్తరంగా మారింది. అయితే తాజాగా సీపీఐ (2 సీట్లు), సీపీఐ(ఎం) (2 సీట్లు) విజయ్ కు మద్దతు ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేశాయి. వీసీకే (2 సీట్లు) కూడా మద్దతు ఇవ్వడానికి ఇష్టపడుతున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే విజయ్ కు మ్యాజిక్ ఫిగర్ (118 సీట్లు) సాధించినట్లు అవుతుంది.

మద్దతు ఇచ్చినవారికి మంత్రి పదవులు మిగతా..2లో

## హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటన.. ఆ ప్రాంతాల్లో డ్రోన్లు ఎగురవేయవద్దు!

- ఎల్లుండి హైదరాబాద్‌కు రానున్న ప్రధాని మోదీ
- బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఆంక్షలు
- రేపు అర్ధరాత్రి నుంచి 24 గంటల పాటు అమల్లో ఆంక్షలు
- డ్రోన్లు, పారా గ్లైడర్లను ఎగురవేయడం నిషేధం



హైదరాబాద్: ఎల్లుండి (మే 10) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. రాష్ట్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. మోదీ పర్యటన నేపథ్యంలో పోలీసులు హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఆంక్షలు విధించారు. బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో రేపు అర్ధరాత్రి 12 గంటల నుంచి 24 గంటల పాటు డ్రోన్‌లు, పారాగ్లైడర్‌లు, రిమోట్ కంట్రోల్ మిగతా..2లో

## ఏపీ ఈసెట్ ఫలితాలను విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్



- ఏపీ ఈసెట్ 2026 ఫలితాలు విడుదల
- మొత్తం 91.72 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- ఫలితాలను 'ఎక్స్' వేదికగా ప్రకటించిన మంత్రి నారా లోకేశ్
- అధికారిక వెబ్‌సైట్‌తో పాటు వాట్సాప్‌లోనూ ర్యాంకు కార్డుల వెల్లడి
- బీటెక్ సెకండియర్‌లోకి లేటరల్ ఎంట్రీ కోసం ఈ పరీక్ష

## సూపర్ సిక్స్ పథకాలు, సంక్షేమంపై చంద్రబాబు సమీక్ష
# అధికారులకు కీలక ఆదేశాలు

- రాష్ట్ర సచివాలయంలో కొనసాగుతున్న కలెక్టర్ల సదస్సు
- సూపర్ సిక్స్ పథకాలు, సంక్షేమంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- పథకాల అమలు, లబ్ధిదారుల ఇంటిగ్రేషన్‌పై సీఎం దిశానిర్దేశం



అమరావతి : ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఐఐటీ ర్యాంకులు సాధించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, జర్మన్ భాషా నైపుణ్యాల ద్వారా వారికి అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు లక్ష్యం నిర్దేశించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో 'సూపర్ సిక్స్' పథకాల అమలుపై సీఎం దిశానిర్దేశం చేశారు. దీపం 2.0 సబ్సిడీని నిర్దేశిత గడువులోగా లబ్ధిదారులకు అందించాలని స్పష్టం చేస్తూ, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు కల్పిస్తున్న ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మరింత సమర్థంగా నిర్వహించాలని ఆదేశించారు. తల్లికి వందనం కింద 67 లక్షల మంది విద్యార్థులకు రూ.10 వేల కోట్ల భారీ సాయాన్ని ప్రకటించడంతో పాటు, మిగతా..2లో

## కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు



రాష్ట్రంలో కిడ్నీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగుల కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

అమరావతి, మే 08: రాష్ట్రంలో కిడ్నీ సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. శుక్రవారం రాజధాని అమరావతిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

## సూపర్ సిక్స్ పథకాలు, సంక్షేమంపై చంద్రబాబు సమీక్ష

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్యాభ్యాసం కోసం పావలా వడ్డీకే రుణాలను అందించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. సంక్షేమ హాస్టళ్లను 'నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌లు'గా మార్చి, వ్యర్థాల నిర్వహణ ద్వారా సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించాలని కలెక్టర్లకు మార్గదర్శకాలను జారీ చేశారు. అరకు కాఫీ, పసుపు వంటి గిరిజన ఉత్పత్తులకు విలువ ఆధారిత ప్రాసెసింగ్ జతచేసి అంతర్జాతీయ బ్రాండ్‌లుగా మార్చాలని, వీటిని పర్యాటక రంగంతో అనుసంధానించాలని పిలుపునిచ్చారు. షాదీఖానాలను 'సద్భావన మండపాలు'గా నామకరణం చేసి, వక్ఫ్ బోర్డు భూముల్లో మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ఆస్తుల వినియోగంతో పాటు ఆదాయ ఉత్పాదకతను పెంచాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు.

## కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు

ప్రైవేట్ ఏజెన్సీకి టెండర్ ద్వారా వీటి నిర్వహణ చేపడతాయని తెలిపారు. ఇప్పటికే కూటమి పాలనలో 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. అదనపు డయాలసిస్ కేంద్రాలతో కలిపి మొత్తం 73 కిడ్నీ సమస్యతో ఇబ్బంది పడుతున్నవారికి అందుబాటులోకి వచ్చాయని మంత్రి సత్యకుమార్ వివరించారు. 'ప్రైమ్ మినిస్టర్ నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం' కింద రాష్ట్రంలోని సెకండరీ ఆసుపత్రుల్లో (జిల్లా, ప్రాంతీయ, సామాజిక) 61 కేంద్రాలు నడుస్తున్నాయని వివరించారు. వీటికి అదనంగా ఈ 12 కేంద్రాలు వస్తున్నాయని తెలిపారు. కొత్త కేంద్రాల రాకతో దూర ప్రాంతాలకు వెళ్లి రక్త శుద్ధి చేయించుకునే రోగులకు అవస్థలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సేవలు పూర్తిగా ఉచితమని తెలిపారు. ఈ కేంద్రాల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం ఐదేళ్లకు కలిపి సుమారు రూ.30 కోట్ల వరకు ఖర్చు చేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ వివరించారు. ఇక ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 2,721పైగా డయాలసిస్ మిషన్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 985 మిషన్లు, నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో 1,736 డయాలసిస్ మిషన్లు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 21,504 మంది కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు ఉన్నారు.

## ప్రధాని మోదీ పర్యటనతో తెలంగాణలో బీజేపీ మరింత బలోపేతం

కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంపై వీరిద్దరికి అవగాహన లేనట్లు ఉందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ పన్నెండు ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి అందించిన సహకారంపై తాము ఎప్పుడు చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. హైదరాబాద్‌లో ప్రధాని మోదీ సభ తరువాత తెలంగాణలో మరింత బలోపేతం అవుతామని కేంద్ర మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమం కాదన్నారు. ఇది అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశమని ఆయన పేర్కొన్నారు. రూ. 9 వేల కోట్ల అభివృద్ధి పనులకు మోదీ నేరుగా తెలంగాణలో శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల కంటే ముందే ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన ఖరారు అయిందని చెప్పారు. తమిళనాడులో రాజ్యాంగ బద్ధంగా ఏ ప్రభుత్వం అయినా ఏర్పాటు చేయవచ్చునన్నారు.

## హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటన.. ఆ ప్రాంతాల్లో డ్రోన్లు ఎగురవేయవద్దు!

మైక్రో లైట్ విమానాలు ఎగురవేయడాన్ని నిషేధించారు. ఈ మేరకు మల్కాజ్‌గిరి పోలీసులు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో పౌరులు ఆంక్షలను పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

## తమిళనాట తొలగిన అనిశ్చితి- విజయ్ కు కమ్యూనిస్టులు, వీసీకే మద్దతు!

ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిన పార్టీలకు మంత్రి పదవులు ఇవ్వాలని టీవీకే అధినేత విజయ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్ కు 2 మంత్రి పదవులు, సీపీఐ, సీపీఐ(ఎం), వీసీకేకు ఒక్కో మంత్రి పదవి ఇవ్వనున్నట్లు సామాచారం. గవర్నర్ ను మరోసారి కలవనున్న విజయ్ మ్యాజిక్ ఫిగర్ (118) సాధించిన నేపథ్యంలో విజయ్ మరోసారి తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ను కలివనున్నారని తెలుస్తోంది. ఈ రోజు సాయంత్రం 4.30 గంటలకు గవర్నర్ తో భేటీ అయ్యేందుకు విజయ్ సమయం కోరారని, కీలక పార్టీల మద్దతు తనకు ఉన్నందున ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని కోరనున్నారని టీవీకే పార్టీ వర్గాలు తెలిపాయి. మరోవైపు టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు అడ్డంకులు తొలగిపోయిన నేపథ్యంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. రాజకీయ చదరంగం తమిళనాడు అసెంబ్లీలో 234 సీట్లు ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కావాల్సిన సంఖ్య 118. అయితే తాజా ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాల్లో గెలిచింది. అయితే విజయ్ రెండు స్థానాల్లో పోటీ చేసి గెలవడం వల్ల ఒక దానికి రాజీనామా చేయక తప్పనిపరిస్థితి. అందుకే ప్రస్తుతం ఆ పార్టీ బలం 107 సీట్లుగా ఉంది. ఇక డీఎంకేకు 59 సీట్లు, ఏఐఏడీఎంకేకు 47 సీట్లు వచ్చాయి. కాంగ్రెస్ -5. పీఎంకే- 4, సీపీఐ-2, సీపీఐ(ఎం)- 2, వీసీకే- 2, ఐయూఎంఎల్ -2, బీజేపీ-1, డీఎండీకే-1, ఏఎంఎంకే-1 స్థానాల్లో గెలిచాయి.

## గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు ఉన్నది బీజేపీ ప్రభుత్వాలే

కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు బీజేపీ ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయని చెప్పారు. బంగారు బెంగాల్ కోసం శ్రమిస్తామని హామీ ఇచ్చారు. కమ్యూనిస్టుల హింసా వారసత్వాన్ని టీఎంసీ కొనసాగించిందన్నారు. టీఎంసీ హింసా రాజకీయాలకు బంగాల్ ప్రజలు చరమగీతం పాడారని ప్రకటించారు. హింస, బెదిరింపుల ఘటనలు ఎన్నో జరిగినా, బంగాల్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీపై విశ్వాసం ఉంచారని ఆయన కొనియాడారు. అయితే, బంగాల్ ఎన్నికల్లో విజయం చాలా ముఖ్యమైనదని, ఈ భారీ మెజారిటీతో తమ బాధ్యత మరింత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. బంగాల్‌లో బీజేపీ శాసనసభ పక్ష నాయకుడిగా సువేందు అధికారి ఎన్నికైన నేపథ్యంలో షా ఈ మేర వ్యాఖ్యానించారు. "ముందుగా నేను బంగాల్ ప్రజలకు నా కృతజ్ఞతలు తెలియజేయాలనుకుంటున్నాను. కమ్యూనిస్ట్ యుగం నుంచి ఇక్కడ నెలకొన్న వాతావరణం మమత పాలనలో మరింత భయానకంగా మారింది. అటువంటి పరిస్థితుల్లో ఓటు వేయడం దాదాపు అసాధ్యంగా మారింది. వందలాది హింసాత్మక, క్రూరమైన ఘటనలు జరిగినప్పటికీ, బంగాల్ ప్రజలు బీజేపీ, మోదీపై నమ్మకం ఉంచి మాకు భారీ విజయాన్ని అందించారు. అందుకు నేను కృతజ్ఞుడను."

## ఈ-ఫైళ్ల పరిష్కారంలో అచ్చెన్నాయుడు నెంబర్ వన్

ఆ సమయాన్ని 2 గంటల 49 నిమిషాలకు తగ్గించారు. పరిపాలనలో జాప్యాన్ని తగ్గించి, ప్రజలకు త్వరితగతిన సేవలు అందించడమే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్న తీరును కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రభుత్వ యంత్రాంగంలో ఈ-ఫైళ్ల విధానం అమలులోకి రావడం వల్ల ఫైళ్లు ఎక్కడ ఆగిపోయాయో ఎప్పటికప్పుడు పర్యవేక్షించే వీలుంటుంది. అచ్చెన్నాయుడు నాయకత్వంలో వ్యవసాయ శాఖ ఈ సాంకేతికతను సమర్థవంతంగా వాడుకుంటూ ముందంజలో ఉందని అధికారులు చెబుతున్నారు. రోజుల తరబడి పెండింగ్‌లో ఉండే ఫైళ్లు ఇప్పుడు గంటల వ్యవధిలోనే పరిష్కారం కావడం అనేది పాలనలో పారదర్శకతకు నిదర్శనం.ఒక మంత్రి స్థాయిలో ఫైళ్లు ఇంత వేగంగా క్లియర్ అవ్వడం వల్ల కింది స్థాయి అధికారులపై కూడా సానుకూల ప్రభావం పెరుగుతుంది. రైతులకు సంబంధించిన పథకాలు, రాయితీలు లేదా ఇతర అనుమతులు త్వరగా మంజూరు కావడానికి ఈ వేగం ఎంతగానో దోహదపడుతుంది.

## బీఆర్ఎస్ ప్రభుత్వం లిఫ్ట్ విధానం ఎంచుకోవడం వల్ల రాష్ట్రంపై భారం పడింది



ఈ ప్రాజెక్టును కాళేశ్వరం పేరుతో రీ-డిజైన్ చేయడం వల్ల సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి ప్రాంతాల రైతులకు అన్యాయం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోవడంతో ప్రస్తుతం ఆ ప్రాజెక్టు నిరుపయోగంగా మారిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తుమ్మిడిహట్టిని పూర్తి చేయడానికి సిద్ధంగా ఉందని జూపల్లి స్పష్టం చేశారు. 150 మీటర్ల బరాజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించే ప్రయత్నం చేస్తామని, దీనివల్ల పొరుగు రాష్ట్రంలో ముంపు సమస్య ఉండదని ఆయన వివరించారు.

# దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తా

మొదటి పేజీ తరువాయి

ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, పలువురు నేతలు పాల్గొన్నారు.

### తెలంగాణ పేదల తిరుపతిగా అభివృద్ధి చేస్తా..

ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం చేయటం అదృష్టమని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ నియోజకవర్గాన్ని నందనవనంగా మార్చటానికి అందరు కలిసి రావటం అభినందనీయమని తెలిపారు. ఆగమశాస్త్ర పండితుడు సుందరవరదాచార్యులు కలలుగన్న గుడి నిర్మాణం సహకారం కావటం సంతోషమని చెప్పారు.



### ఆ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తి..

తిరుపతిలో ఏ రకమైన పూజలు జరుగుతాయో ఇక్కడ అలాగే పూజలు జరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ గుడికి కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు వస్తారని.. దీంతో కొడంగల్‌కు దేశంలో గుర్తింపు వస్తోందని తెలిపారు. కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని తెలిపారు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని.. అనుమతులు వచ్చాయని, ఏడాదిన్నరలోపు పూర్తి చేద్దామని చెప్పుకొచ్చారు. కృష్ణ- వికారాబాద్ రైల్వేలైన్ త్వరలో పూర్తవుతుందని స్పష్టం చేశారు. రేకులపాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలను ఆరు నెలల్లో ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అన్నారు.

### లగచర్ల వద్ద విద్యాహబ్..

220 ఎకరాల్లో లగచర్ల వద్ద విద్యాహబ్‌గా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ఇక్కడ అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో ఉండాలని.. ఆ తర్వాత అందరం కలిసి పనిచేయాలని సూచించారు. 2034 వరకు గుంపులు, గ్రూపులు పక్కన పెట్టాలని.. అభివృద్ధికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. కొడంగల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# కరీంనగర్ ఘటనపై డీజీపీకి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి

ఈ అంశంపై డీజీపీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నేతలపై దాడులను అరికట్టాలని, శాంతిభద్రతలను కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

### అలా ప్రశ్నించినందుకే దాడులు: దాసోజు శ్రవణ్

కరీంనగర్‌లో కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్‌పై దాడిని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ఖండించారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులపై డీజీపీ సీవీ ఆనంద్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసీఆర్ కొడుకువే నా అని కేటీఆర్‌ను ప్రశ్నించడం సరైందని కాదని కౌశిక్ రెడ్డి ప్రశ్నించినందుకే దాడులు చేశారని ఆరోపించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తంబాకు తింటాడని అన్నందుకే దాడులు చేస్తారా అని నిలదీశారు. కేంద్ర హోం సహాయ మంత్రిగా ఉండి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా బండి సంజయ్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని భావిస్తున్నామని దాసోజు శ్రవణ్ వ్యాఖ్యానించారు.

### తగిన గుణపాఠం చెబుతాం: వివేకానంద గౌడ్

బండి సంజయ్, ముఖ్యమంత్రి చీకటి ఒప్పందాలు.. వ్యాపారాలు అందరికి తెలుసని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్‌కు అహకారం పెరిగిందన్నారు. 'మీ భాషపై మీ భాషలో చెబితే దాడులు చేస్తారా. కౌశిక్ రెడ్డి ఏమి తప్పు మాట్లాడారో చెప్పాలి. వచ్చేది మా ప్రభుత్వం. అప్పుడు బండి సంజయ్ గుజరాత్ వెళ్లి దాక్కోవాలి. అన్ని ఆధారాలను డీజీపీకి ఇచ్చాం. రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతాం' అని వివేకానంద గౌడ్ హెచ్చరించారు.

### శాంతిభద్రతలు దిగజారిపోయాయి: పల్లా రాజేశ్వర్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారిపోయాయని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. వెనుకబడిన రాష్ట్రాలలో ఏ విధంగా ఉన్నదో అదే తెలంగాణలో




ఉందన్నారు. నచ్చని రాజకీయ పార్టీల నేతల కార్యాలయాలు, ఇళ్లపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్‌లో పోలీసుల చేతగానితనాన్ని డీజీపీకి వివరించినట్లు తెలిపారు. నిన్ను కౌశిక్ రెడ్డిని చంపాలని వచ్చారన్నారు. బండి సంజయ్ రెచ్చగొడితేనే కార్యకర్తలు వచ్చారని.. ఆయనపై కేసు నమోదు చేయాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఏపీ ఈసెట్ ఫలితాలను విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్

మొదటి పేజీ తరువాయి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఈసెట్-2026) ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ఈ ఫలితాలను 'ఎక్స్' వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ పరీక్షలో మొత్తం 91.72 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ఆయన వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 23న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 32,434 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 29,750 మంది అర్హత సాధించారు. ఈసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులందరికీ మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. పాలిటెక్నిక్, డిప్లొమా కోర్సులు పూర్తి



చేసిన విద్యార్థులు నేరుగా బీటెక్, బీఈ కోర్సుల ద్వితీయ సంవత్సరంలో చేరేందుకు (లేటరల్ ఎంట్రీ) ఈసెట్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. దీని ద్వారా విద్యార్థులు ఒక విద్యా సంవత్సరాన్ని ఆదా చేసుకునే అవకాశం కలుగుతుంది. ఈసెట్‌లో సాధించిన ర్యాంకు ఆధారంగా రాష్ట్రంలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియ జరుగుతుంది. ఫలితాలు, ర్యాంకు కార్డులను విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ఎచీం.ఖజాంఎష్ట్రవ.ఖజా.స్త్రశీజ.ఱఅ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీంతో పాటు, విద్యార్థులకు మరింత సౌలభ్యంగా ఉండేందుకు ప్రభుత్వం ఈసారి వాట్సాప్ సేవలను కూడా అందుబాటులోకి తెచ్చింది. తమ ఫోన్‌లోని వాట్సాప్ నుంచి 9552300009 నంబర్‌కు సందేశం పంపి కూడా ర్యాంకు కార్డును సులభంగా పొందవచ్చు. ఫలితాల విడుదల ప్రక్రియ పూర్తవడంతో, త్వరలోనే అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి విడుదల చేయనుంది. విద్యార్థులు తదుపరి ప్రకటనల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను గమనిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.

# ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయి.. అడ్డదారులు తొక్కొద్దు

మొదటి పేజీ తరువాయి

ఎంపీ కడియం కావ్య చేసిన ప్రసంగాలు నిరుద్యోగులకు దిశానిర్దేశం చేశాయి. యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మత్తుపదార్థాలకు బానిస కావొద్దని కొండా సురేఖ గట్టిగా హెచ్చరించారు. నేటి తరంలో సామాజిక మార్పులు వేగంగా వస్తున్నాయని, యువత నిబద్ధతతో పనిచేస్తూ తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కేవలం ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని, అడ్డదారులు తొక్కొద్దని ఆమె హితవు పలికారు. ముఖ్యంగా ఉద్యోగ నియామకాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు. నిరుద్యోగ యువతలో ఉండే మానసిక ఒత్తిడిపై ఎంపీ కడియం కావ్య స్పందించారు. యువత ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని, ప్రతిరోజూ మనలో మనం యుద్ధం చేసుకుంటూ మనల్ని మనం మెరుగుపరుచుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఎన్ని విఫలయత్నాలు ఎదురైనా ఉద్యోగ ప్రయత్నాలను ఆపకూడదని, కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. "మనం తప్పు చేయనంత కాలం ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు" అని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు నిరుద్యోగుల్లో ధైర్యాన్ని నింపాయి. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ మెగా జాబ్ మేళాకు నిరుద్యోగులు భారీగా హాజరయ్యారు. కలెక్టర్ సత్యశారదదేవి, ఎమ్మెల్యే నాగరాజు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్న ఈ కార్యక్రమం, వరంగల్ ప్రాంత యువతకు స్థానికంగానే ఉపాధి



అవకాశాలు కల్పించే లక్ష్యంతో నిర్వహించారు.

# ఆగస్టు నాటికి మూసీ పునరుజ్జీవ పనులు స్టార్ట్! తొలి దశలో రూ.7,055 కోట్లతో అభివృద్ధి

మూసీ ప్రాజెక్టుపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం

మూసీ డీపీఆర్ వివరాలను మంత్రులకు అందించిన అధికారులు

- తొలి దశలో చేపట్టే పనులకు ఏడీబీతో చర్చలు ముగిసినట్లు వెల్లడి

ఢిల్లీ : మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు పనులను ఆగస్టు నాటికి ప్రారంభించాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. ప్రజల ఆస్తులపై ప్రభావం లేని ఐదు కిలోమీటర్ల మేర పనులు చేపట్టాలని తెలిపింది. నిర్మాణాలపై ఎక్కువ ప్రభావం లేకుండా అలైన్‌మెంట్‌లు మార్చాలని సూచించింది. ప్రాజెక్టులో భాగంగా మూసీలో పలు చోట్ల టూరిజం స్పాట్లుగా ఆకర్షించేలా రబ్బర్ డ్యాంలను నిర్మించేలా ప్రణాళిక చేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై నెలకొన్న అనుమానాలు నివృత్తి చేయాలని, ప్రయోజనాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు కేబినెట్ సబ్ కమిటీ దిశానిర్దేశం చేసింది. ప్రజాభవన్‌లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సభ్యులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సమావేశమై ప్రాజెక్టు పురోగతి, నిధుల సమీకరణ, నిర్మాణ పనుల క్యాలెండర్ పై చర్చించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు డీపీఆర్‌ను మంత్రులకు వివరించిన అధికారులు, ఐదు దశల్లో 55 కిలోమీటర్ల వరకు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రిటైనింగ్ వాల్స్ : ప్రాజెక్టులో భాగంగా మూసీలో చెత్త తొలగించి శుభ్రపరచడం, రివర్ బెడ్ ప్రొఫైలింగ్ చేయడం, వరద నియంత్రణ కోసం రిటైనింగ్ వాల్స్, నదికి రెండు వైపులా రోడ్లు, ప్రధాన మురుగు నీటి కాలువలు, నీటి నిల్వ కోసం బ్యారేజీలు, నార్సింగి నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, రివర్ ఫ్రంట్ అభివృద్ధి ఉంటాయన్నారు. సుమారు రూ.7.55 వేల కోట్లతో చేపట్టనున్న మొదటి ఫేజ్ నిధుల సమీకరణపై ఆసియా అభివృద్ధి బ్యాంక్ తో సాంకేతిక, ఆర్థిక చర్చలు విజయవంతంగా ముగిశాయని అధికారులు వివరించారు. మొదటి ఫేజ్ లో హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ ఉస్మాన్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు 21 కిలోమీటర్ల మేరకు అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ తయారీ దశలో ఉందని అధికారులు తెలిపారు.



ప్రజల ఆస్తులపై ప్రభావం లేని ఐదు కిలోమీటర్లలో వెంటనే పనులను ప్రారంభించాలని మంత్రులు అదేశించారు. మొదటి ఫేజ్ పనులను ఆగస్టు నాటికి ప్రారంభించి, వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేసేలా లక్ష్యం పెట్టుకోవాలని మంత్రులు ఆదేశించారు. దీనికి సంబంధించిన పూర్తి క్యాలెండర్‌ను సమర్పించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. విస్తృతంగా ప్రచారం చేయాలి : పర్యావరణ అనుమతులను తీసుకోవాలని అధికారులకు మంత్రులు చెప్పారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం భూమిని రక్షణ శాఖ నుంచి తీసుకొనే ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మూసీ పునరుజ్జీవనం వల్ల కలిగే ఉపయోగాలపై నగరంలో విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రులు అధికారులకు సూచించారు. బస్టాండ్లు, మెయిన్ రోడ్లపై హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సినిమా థియేటర్ లో కూడ వీడియోలను ప్రదర్శించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ విభాగాల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. పురోగతి స్పష్టంగా కనిపించేలా నిర్దేశిత కాలవ్యవధిలో పనుల నిర్మాణం జరగాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఎవరికి ఇబ్బంది కలుగకుండ నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. సాంకేతికపరమైన అంశాల్లో ఐఐటి, జేఎన్టీయూ నుంచి తగిన సహకారం తీసుకోవాలని శ్రీధర్ బాబు సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మాణ పనులకు ఆటంకాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రబ్బర్ డ్యాంల ఏర్పాటు : నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పని సరిగా పాటించేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. మూసీ పునర్జీవం ప్రాజెక్టులో భాగంగా నదిలో పలు చోట్ల చెక్ డ్యాంల తరహాలో రబ్బర్ డ్యాంలను ఏర్పాటు చేయనున్నారు. నీటి నిల్వను పెంచడంతో పాటు జల క్రీడలు, బోటింగ్ సదుపాయాలతో టూరిజం స్పాట్‌లుగా తీర్చిదిద్దేలా ప్రణాళిక చేసినట్లు అధికారులు వివరించారు. ఒబెర్‌మెయర్ స్పిల్‌వే గేట్ టెక్నాలజీ సంస్థ రూపొందించిన రబ్బర్ డ్యాం నమూనాను ప్రజా భవన్ లో మంత్రులు పరిశీలించారు. నాసిక్, ముంబయి నగరాల్లో ఈ సంస్థ నిర్మించిన రబ్బర్ డ్యాంలను అధ్యయనం చేయాలని అధికారులకు మంత్రులు తెలిపారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు కేవలం ఒక నది ప్రక్షాళన మాత్రమే కాదని ఒక సామాజిక బాధ్యత అని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి అంటే మనుషులను దూరం చేయడం కాదని వారిని భాగస్వాములను చేయడమేనని పేర్కొంది. మూసీ ప్రాజెక్టును అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసి విశ్వసనీయత కల్పించేలా కార్యాచరణ ఉండాలని సబ్ కమిటీ ఆదేశించింది. జీవన ప్రమాణాలు మెరుగ్గా : ప్రజా ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత తెలిపింది. ప్రజల ఆస్తులు, నిర్మాణాలపై అతి తక్కువ ప్రభావం పడేలా అలైన్ మెంట్‌ను మార్చుకోవాలని మంత్రివర్గ ఉపసంఘం సూచించింది. అత్యంత జాగ్రత్తగా ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రాజెక్టు పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించింది. నగర రూపురేఖలు మారడమే కాకుండా పరీవాహక ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయని, ప్రజల భాగస్వామ్యంతోనే మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు సాకారం అవుతుందని దిశానిర్దేశం చేసింది. అభివృద్ధి, ప్రజా హితం రెండూ సమాంతరంగా సాగాలని కేబినెట్ సబ్ కమిటి అధికారులకు స్పష్టం చేసింది. సమావేశంలో ఉన్నతాధికారులు జయేశ్ రంజన్, ఈవీ నర్సింహారెడ్డి, కృష్ణ భాస్కర్, అశోక్ రెడ్డి, గౌతమి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎంఆర్ ఎఫ్ ద్వారా లక్షల రూపాయల వైద్య సహాయం అందిస్తుంది అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామానికి చెందిన కొంగర సంతోష కు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా 84,000/- రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, గ్రామ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బాసిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూర్తి జంగారెడ్డి, గ్రామ శాఖ కోశాధికారి బుయ్య శివ గౌడ్, చేగురి లింగం తదితరులు పాల్గొన్నారు.

# బట్టాపూర్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం







**విజేత, ఏర్గట్ల :** మండలంలోని బట్టాపూర్ గ్రామంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి సంబంధిత ,సాధారణచికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, సాధారణ చికిత్స ,దూడలకు నట్టల నివారణ మందుల పంపిణి, ఉచిత గర్భధారణ, కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్స్, గడ్డి విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ భూషణవేని ప్రవీణ్, ఉప పర్పంచ్ మూడ్ దయానంద్ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధి కారి డాక్టర్. జి. రాజ్యలక్ష్మి, లైవ్ స్టాక్ అసిస్టెంట్ పి.నరేంధర్ , సిబ్బంది స్వప్న, మధుకర్, భూమరెడ్డి ,ప్రభాస్ పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రాజశేఖర్ ఆర్థిక సాయంతో భోజనం పొట్లాలు పంపిణీ





**విజేత , ప్రత్తిపాడు ప్రతినిధి :** పట్టణంలోని నిరుపేద వృద్ధులకు,బిక్షాటన చేసే వారికి జర్నలిస్ట్ రాజశేఖర్ ఆర్థిక సాయంతో వివేకానంద సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం భోజనం పట్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వివేకానంద సేవా సమితి సభ్యుడు పెండ్యాల రాజు మాట్లాడుతూ జర్నలిస్ట్ రాజశేఖర్ సంస్థ ద్వారా చేస్తున్న సేవలను గుర్తించి,30 మంది నిరుపేద వృద్ధులకు,బిక్షాటన చేసేవారికి ఆహార పొట్లాలను ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సంస్థ సభ్యుడు పెండ్యాల రాజు,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షుడు గొల్లపూడి త్రిమూర్తులు,సి.రాయవరం మాజీ సర్పంచ్ దేవర శ్రీను,మండల జనసేన ఉపాధ్యక్షుడు పలివెల వెంకటేష్,సునీల్,దాసరి కృష్ణ,సేనాధిపతి రాజు,సినియర్ జర్నలిస్ట్ దశీగేటి శ్రీను,డోర్ షాప్ రమేష్,మెడికల్ షాప్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాపరిషత్ విద్యార్థుల ప్రత్యేక సమ్మర్ క్యాంప్




**విజేత, ఏర్గట్ల :** మండల కేంద్రంలోని ఏర్గట్ల పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేక సమ్మర్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్ మే 11 నుండి మే 25 వరకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ క్యాంప్‌లో పాల్గొనవచ్చని తెలిపారు. ఏర్గట్ల మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ విద్యార్థులు అందరూ ఈ సమ్మర్ క్యాంప్ కి హాజరు కావచ్చని స్పష్టం చేశారు. విద్యార్థులలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, నైపుణ్యాభివృద్ధి పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించినట్లు వివరించారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, కథలు చెప్పడం, చెస్ మరియు ఇండోర్ గేమ్స్ వంటి పలు ఆసక్తికర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అదనంగా విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు వివరించారు. సరదాతో కూడిన అభ్యాస వాతావరణంలో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లల ప్రతిభను వెలికితీయాలని ప్రధానోపాధ్యాయులు కోరారు. సుమారు 100 మంది విద్యార్థులను మాత్రమే క్యాంప్ లో చేర్చుకోనున్నట్లు వివరించారు. కావున తల్లిదండ్రులు త్వరపడాలని సూచించారు. రిజిస్ట్రేషన్ సహా మరిన్ని వివరాల కోసం 98485 12511 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి నిర్లక్ష్యం తోనే ధాన్యం రైతులకు తిప్పలు

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



**విజేత చొప్పదండి :** చొప్పదండి మండలం ఆర్నకొండలో తూకం వేసి తయారుగా ఉన్న వేల బస్తాల ధాన్యం తరలించడంలేదనిమండలంలోని ఆర్నకొండ లోరైతులు రాష్ట్ర రహదారి పైరాస్తారోకోనిర్వహించారు. చొప్పదండి మండలంలో అనేక ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గత వారం రోజులుగా తూకం వేసి బస్తాల్లో నింపిన ధాన్యంమిల్లర్లు దిగుమతి చేసుకోక రవాణా లారీలు లేక కొనుగోలు కేంద్రాలలోనే ఉండిపోయింది.నిన్న ఆకస్మాత్తుగా గాలి దుమారం తో పాటు వర్షం రావడంతో రైతులు పాలిథిన్ కవర్లు లేక నానా అగచాట్లు పడ్డారు.చొప్పదండి మండలం నుంచిసేకరించవలసిన దాన్యంలో ఇప్పటివరకు కేవలం 10 శాతం మాత్రమే ప్రభుత్వం సేకరించగలిగింది.మిగిలిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే బస్తాలలో నింపి గాని లేదా రైతు ధాన్యం రాశులుగా గాని అలాగే ఉంది. ఎండలు విపరీతంగా కాస్తుండడంతో ధాన్యం పూర్తిగా ఎండి తేమ శాతం 11% - 12% కు పడిపోయింది.ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో తీవ్ర ఆగ్రహం గా ఉన్న రైతులు నిన్నటి గాలి దుమారంతో మరింత ఆందోళన చెంది బి ఆర్ ఎస్ మాజీ శాసన సభ్యులు సుంకే రవిశంకర్, బీజేపీ నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మొగిలి మహేష్ ల తో కలిసిశుక్రవారం ఉదయం కొనుగోలు సెంటర్ సమీపంలోనే ఉన్న ఆర్నకొండ డబల్ రోడ్డుపై బైఠాయించారు.ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలపై స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం నిర్లక్ష్య వైఖరి వహిస్తూ ఉన్నారని కొనుగోలు కేంద్రాల్లో దాన్యం ఎక్కడిదక్కడే ఉన్నా యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఇప్పటికీ 90 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉండడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని తక్షణం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం పూర్తిగాఖరీదుచేసితరలించాలని చొప్పదండి మండలంలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో లక్షలాది బస్తాల ధాన్యం అలాగే ఉంటే మేడిపల్లి సత్యం ప్రతిపక్షాలను విమర్శించడం విడ్డూరం అన్నారు ఆర్నకొండ సింగిల్ విండోలో 14000 బస్తాలు రాగంపేటలో 6000 బస్తాలు దేశాయిపేట లో 800 బస్తాలు చొప్పదండి సింగిల్ విండో పరిధిలో 80,000 బస్తాల ధాన్యం కల్లాలలోనే ఉండిపోతే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాత్రం ప్రతిపక్షాలను విమర్శిసూ పొద్దుపుచ్చుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో చొప్పదండి బిజెపి రూరల్ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ దేశాయిపేట సర్పంచ్ గుంట రవి ఆర్నకొండ మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య,బిజెపి ప్రధాన కార్యదర్శి కొమ్ము రమేష్, గుమ్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, రాపెల్లి శ్రీనివాస్,కాయిత సాయి, గుండెవెంకటేష్,, రైతులు మ్యాకల రాములు, దామెర మధుసూదన్ రెడ్డి. దయ్యాల శేఖర్, జక్కులఅంజయ్య,మొగిలి మహేష్, శంకర్,హేమారెడ్డి, మావురం మల్లికార్జున్ రెడ్డి, గంగారెడ్డి, రామచంద్ర రెడ్డి కడారి భూమయ్య,ఏముండ్ల భూమయ్య, విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగసానిపల్లిలో పశు పోషణ పై అవగాహన వైద్య శిబిరం







**విజేత,పాపన్నపేట :** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలు సందర్భంగా నాగ్సన్ పల్లి గ్రామంలో శుక్రవారం పశు వైద్య శిబిరం- పశుపోషణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పశువైద్య శిబిరం, దూడల ప్రదర్శన, పశుగ్రాస విత్తనాల పంపిణీ, వేసవిలో పశువుల యజమాన్యంపై అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో 94 గేదెలు, 48 ఆవులకు గర్భధారణ పరీక్షలు చికిత్సలు, 37 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించారు. వైద్య శిబిరంలో పశువులకు గర్భధారణ పరీక్షలు, ఎదకు రాని పశువులకు చికిత్సలు, సరైన సమయంలో కృత్రిమ గర్భాధారణ, మినరల్ మిక్సర్, సమతుల్య ఆహారం గురించి రైతులకు అవగాహన కల్పించారు. దూడల సంరక్షణ గురించి, దూడలకు ముర్రుపాలు తాగించడం, టీకాలు, దూడల పోషణ, పరిశుభ్రత, ఆడ దూడల ప్రత్యేక సంరక్షణ, భవిష్యత్తులో పాలిచ్చే పశువులుగా వాటి ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. వేసవిలో పశువులకు చల్లని త్రాగునీరు, నీడ, గాలి ప్రసరణ ఎక్కువ ఎండ సమయంలో మేతకు లేదా రవాణాకు తీసుకు వెళ్లకుండా ఉండటం, అధిక పాలిచ్చే పశువులకు ప్రత్యేక సంరక్షణ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ ప్రవీణ్, స్థానిక సర్పంచ్ దండెం సుశీల దుర్గయ్య, ఉపసర్పంచ్ సిరాజ్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఎం సతీష్ కుమార్, శివాజీ, పులి సురేష్, సమీర్, సిబ్బంది అడిగప్ప , సుధాకర్ ,యాదయ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి గోపాలమిత్రలు షర్ఫుద్దీన్, సాయిలు, బాలరాజ్ గ్రామ పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి మార్కెట్‌లో 30 వేల క్వింటాళ్ల మక్కల కొనుగోలు రాష్ట్రము లోనే రికార్డ్

రైతు బాంధవుడు మేడిపల్లి సత్యం చొరవకు మార్కెట్ కమిటీ ధన్యవాదాలు

మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్



**విజేత, చొప్పదండి :** చొప్పదండి జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ యార్డులో రాష్ట్రంలోనేఅత్యధికంగాదాదాపు 30,000 క్వింటాళ్ల మక్కలు కొనుగోలుచేసిరికార్డుసృష్టించారురైతులు అడగగానే మక్కల కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేసి ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే ఈ ఘనతసాధించడం విశేషం.ఈ సందర్భంగామార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ మాట్లాడుతూ చొప్పదండి మార్కెట్ యార్డ్ తరపున, నియోజకవర్గ రైతుల తరపున మేడిపల్లి సత్యంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. “మార్కెట్ యార్డు చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున మక్కల కొనుగోలు ఎప్పుడూ జరగలేదు. మేడిపల్లి సత్యంవచ్చాకనే మొక్కజొన్న రైతుల బాధలనుఅర్థంచేసుకుని, రాష్ట్రంలో మంజూరైన మూడు కొనుగోలు కేంద్రాలలో మనకు ఒకటితీసుకువచ్చిరైతుబాంధవుడనిమరొకసారి నిరూపించారు అని కొనియాడారు.రైతు పక్షపాతిగాగుర్తింపునియోజకవర్గంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ ఉండకుండా మార్కెట్ యార్డులలోనే కాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శిస్తూ, ప్రతి రైతు సమస్యలను దగ్గరుండి తెలుసుకుంటూ రైతుల పక్షపాతిగా మారారు.ఇలాంటి నాయకుడు ఉండటంతో నియోజకవర్గంలో రైతులు అందరూ సంతోషంగా ఉన్నారు” అని మహేష్ తెలిపారు. గతంలో మక్కలు అమ్ముకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లి దళారుల చేతిలో మోసపోయేవారమని, ఇప్పుడు స్థానికంగానే ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడంతో తమకు ఎంతో మేలు జరిగిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.చొప్పదండి మార్కెట్ యార్డులో రికార్డు స్థాయిలో మక్కల కొనుగోలు. రైతులకు అండగా నిలిచిన నాయకత్వానికి అభినందనలురైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజాప్రతినిధుల కృషికి చొప్పదండి మార్కెట్ యార్డు రికార్డు నిదర్శనం అని అన్నారు

# ప్రతి ఒక్కరు జనాభా లెక్కలను పక్కాగా చెప్పాలి

స్వీయ జనగణన జాతీయ జనగణన కార్యక్రమం

జనగణన -2027 సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయం నుంచి శంకర్ పల్లి చౌరస్తా వరకు ర్యాలీ

పాల్గొన్న చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి



**విజేత, చేవెళ్ల :** జనగణన -2027 సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేవెళ్ల మున్సిపాలిటీ, గ్రామాల అభివృద్ధి మన చేతుల్లో ఉందని, ప్రతి ఒక్కరు జనాభా లెక్కలను పక్కాగా చెప్పాలని చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. జనగణన -2027 సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయం నుంచి శంకర్ పల్లి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొట్టమొదటి సారి మనమంతా జనాభా లెక్కలకు ఎక్కబోతున్నామని తెలిపారు. దేశ జనాభా లెక్కలు ప్రారంభం కావడంతో ప్రతి ఒక్కరు జనాభా లెక్కలను పక్కాగా తెలపాలని సూచించారు. మన అభివృద్ధితో పాటు మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే జనాభా వివరాలను తెలపాలని సూచించారు. పాఠశాలలు ఆసుపత్రులు, ప్రభుత్వ పథకాలు పక్కగా అమలు చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. జనాభా లెక్కలు తెలపడం వల్ల రేషన్ కార్డులకు, తదితర పథకాలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ప్రతి ఒక్కరు తప్పక సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, కమిషనర్ యాదగిరి, కౌన్సిలర్లు మధ్యల శ్రీనివాస్, అత్తెల్లి మనీషా అనంతరెడ్డి, కరికే మీనాక్షి సతీష్, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మహిళా సంఘాల నాయకురాలు, మున్సిపాలిటీ ఆఫీసర్స్ మరియు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ ఇలా త్రిపాఠి






**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఈ నెల 13 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వీ.సీ హాల్ లో కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష జరిపారు. ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 17,789 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు మొదటి సంవత్సరం పరీక్షలకు 11,425 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 6364 మంది హాజరుకానున్నారని వివరించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షలు రెండు సెషన్లలో జరుగుతాయని, ప్రతీరోజు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఫస్టియర్ పరీక్షలు, తిరిగి సాయంత్రం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు సెకండియర్ పరీక్షలు కొనసాగుతాయని అన్నారు. వార్షిక పరీక్షల తరహాలోనే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను కూడా సజావుగా, పకడ్బందీగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రతీ అంశాన్ని కూలంకషంగా పరిశీలిస్తూ తుది ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ముఖ్యంగా ప్రైవేటు సెంటర్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. పోలీస్, ఆర్టీసీ, రెవెన్యూ, పోస్టల్, మెడికల్ అండ్ హెల్త్ తదితర లైన్ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రశ్నపత్రాలను ఆయా రూట్ ల వారీగా పోలీసు బందోబస్తు మధ్య తీసుకెళ్లాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తు ఉండేలా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా రక్షిత మంచినీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని, తగినంత గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లతో ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లను ఎగ్జామ్ సెంటర్లలో అందుబాటులో ఉంచాలని, మూడు పరీకా కేంద్రాలకు కలుపుకుని ఒకటి చొప్పున 108 అంబులెన్స్ లను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షలు కొనసాగే సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. కాగా, పరీక్షలు ప్రారంభం అయ్యే నిర్ణీత సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించాలని అన్నారు. కాపీయింగ్ ను నిరోధించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాలని అన్నారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్, నిజామాబాద్ ఏసీపీ బి.ప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాత పాలకవర్గాలకు మళ్ళీ అవకాశం పిఏసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్



**విజేత మామడ:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 2019 ఫిబ్రవరి నెలలో ఓటింగ్ పద్ధతిలో ఎన్నికలు జరిగి ప్రభుత్వం పొడిగించిన గడువుతో గత ఏడాది ఆగస్టులో ముగిసింది. తదుపరి నామినేటెడ్ పద్ధతిలో కొత్త పాలక మండల్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఆదేశాలతో జీవో 597 ను ఉపసంహరించుకుని పాత చైర్మన్లకు బాధ్యతలు అప్పగించారు. చిక్యాల హరీష్ కుమార్ శుక్రవారం రోజున చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటుగా వైస్ చైర్మన్ భాస్కర్ రావు డైరెక్టర్ లు ఏలేటి చిన్నారెడ్డి, మహేందర్,సంతోష్, లింగన్న,ఇందిర, సుగుణ, రాంచందర్, కిషన్, లక్ష్మి, రాజేశ్వర్ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో సీఈఓ రాజేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదాయపు పన్ను చట్టం-2025పై అవగాహన






**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం ఆదాయపు పన్ను చట్టం–2025పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆదాయపు పన్ను శాఖ సీనియర్ అధికారులు సురేష్, శుభసింగ్, ఐశ్వర్య తదితరులు విచ్చేసి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు అవగాహన కల్పించారు.సరళీకృత ఆదాయపు పన్ను చట్టం–2025 అమలులోకి వచ్చిన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా చేపట్టిన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ప్రారంభ్ –2026 పేరుతో ఇక్కడ కూడా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కొత్త చట్టం 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# యాక్షన్ ప్లాన్ 2026 లబ్ధిదారులు స్క్రీనింగ్ టెస్ట్ కు హాజరు కావాలి

ఎంపీడీవో వెంకటేశ్వర్లు

**విజేత,ఏర్గట్ల :** మండల ప్రజా పరిషత్ ఏర్గట్ల మండలానికి సంబంధించి ఎస్సీ యాక్షన్ ప్లాన్ –2026, మైనార్టీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ 2026 కు సంబంధించిన అర్హత గల లబ్దిదారులను ఎంపిక చేయుటకు తేదీ 12.05.2026. ఉదయం 10:30 గం లకు రైతు వేదిక ఏర్గట్ల లో జాయింట్ స్క్రీనింగ్ టెస్ట్ కొరకు లబ్ధిదారులు హాజరు కావాలని మండల పరిషత్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో కోరారు. ఈ స్క్రీనింగ్ టెస్ట్ లో భాగంగా తేదీ 12.05.2026 ఉదయం 10:30 గం లకు అందరూ బ్యాంక్ మేనెజర్లు, కార్పొరేషన్ ప్రతినిధులు ,యం.పి.ఓ, తహసిల్దార్ ,పంచాయతీ కార్యదర్శులు, దరఖాస్తుదారులు ( దరఖాస్తు చేసిన పథకం నకు సంబందించి అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్స్ తో) తప్పని సరిగా హాజరు కావాలని ఆయన కోరారు. మండలంలోని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాలకుసంబదించి ఎవరైతే అన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్నారో వారికి సమాచారం అందించాలని, దరఖాస్తు దారులు అందరు వారు దరఖాస్తు చేసుకున్న పథకానికి సంబందించి అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్స్ తో హాజరు కావాలని ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే అంజిబాబును కలిసిన ఆసుపత్రి అభివృద్ది కమిటీ

ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి కమిటి డైరెక్టర్లు కృషి చేయాలి....



**విజేత,భీమవరం ;** భీమవరం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన సభ్యులు కృషి చేయాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి సొసైటీ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన యర్రంశెట్టి శివకృష్ణ, సుంకర దాసు లు శుక్రవారం ఎమ్మెల్యే అంజిబాబును మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి ఆసుపత్రికి అభివృద్ధి శక్తివంతనతో కృషి చేయాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి కమిటీ బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. అనంతరం వారిని సత్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు నాయకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# జొన్న పంట అగ్నిప్రమాదంపై పంచనామా నిర్వహించిన అధికారులు





**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పరిధిలోని బలన్‌పూర్ గ్రామ శివారులో ఇటీవల జరిగిన జొన్న పంట అగ్నిప్రమాద ఘటనపై అధికారులు స్పందించారు. గ్రామానికి చెందిన రైతు ఉయిక భీంరావుకు చెందిన జొన్న పంట కాలిపోయిన విషయం తెలుసుకున్న ఆర్ఐ నర్సింగ్ ఈరోజు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పొలాన్ని పరిశీలించిన అనంతరం రైతులతో కలిసి పంచనామా నిర్వహించారు. సుమారు 40 క్వింటాళ్ల జొన్న పంట అగ్నికి ఆహుతి కావడంతో రైతుకు దాదాపు 10 క్వింటాళ్ల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంట నష్టంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. అధికారులు నివేదికను ఉన్నతాధికారులకు పంపించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి








నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

మత్స్య ప్రగతి, ప్రణాళికలో పాల్గొన్న కలెక్టర్, మేయర్

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అన్ని వర్గాల వారి అభ్యున్నతి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ, విరివిగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రైతు వారోత్సవాలను పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో శుక్రవారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మత్స్య ప్రగతి, ప్రణాళిక సమావేశం నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ ఉమారాణి తదితరులు విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. మత్స్య కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు, అమలవుతున్న పథకాలు, ఇప్పటివరకు ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందిన లబ్దిదారుల వివరాలను అధికారులు తెలియజేశారు. మత్స్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మత్స్యకారులకు అనువుగా జిల్లాలో పుష్కలంగా జల వనరులు, చెరువులు ఉన్నాయని ఇక్కడి నుండే చేప పిల్లల పెంపకం చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కృషి చేస్తానని అన్నారు. మత్స్యకారులకే కాకుండా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కింద రూ.5 లక్షలు ప్రమాదవశాత్తు చనిపోతే అందజేయడం జరుగుతుందని, అందుకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ లో నిధులు కూడా కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. మత్స్యకారులకు పింఛన్ అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అదేవిధంగా అర్సపల్లి లో మత్స్యకారుల కోసం కేటాయించిన భూమి గతంలో కబ్జాకు గురైందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దానిని కాపాడటం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ భూమిని పూర్తి స్థాయిలో కాపాడే విధంగా జిల్లా అధికారుల చొరవ తో ప్రహరీ నిర్మాణం చేపట్టడం తో పాటు సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఇదివరకు మత్స్య శాఖకు సంబంధించి కార్యక్రమాలు మొక్కుబడిగా జరిగేవని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ మత్స్య కార్మికుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకోవాలని, అప్పుడే అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగల్గుతారని సూచించారు. అర్సపల్లిలో గల ఎంతో విలువైన మత్స్య కార్మిక సంఘం స్థలం కబ్జాకు గురి కాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయించి, సీ.సీ కెమెరాలు పెట్టిస్తామని ప్రకటించారు. ఈ మేరకు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. కాగా, ఆయా సంఘాలకు ప్రభుత్వ పరంగా కేటాయించిన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా సంఘ బాధ్యులు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా హితవు పలికారు. ఉత్తమ పనితీరు కనబర్చిన మత్స్య కార్మిక సంఘాల సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడీ ఆంజనేయ ప్రసాద్, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్







వచ్చే నెల 15న సీఎం చేతుల మీదుగా ప్రారంభించేందుకు చర్యలు.

రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహాలో విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి.

ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ లు.

అధునాతన హంగుల ప్రభుత్వ బడిని చూసి హర్షం.

**విజేత, ఇబ్రహీంపట్నం :-** రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద ఆరుట్లలో నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ కేవలం ఒక బడి మాత్రమే కాదు, తెలంగాణ విద్యా వ్యవస్థలో రాబోయే విప్లవాత్మక మార్పులకు ఒక ప్రయోగశాలగా ప్రభుత్వ విప్ లు అభివర్ణించారు. ఇక్కడి ప్రతీ సౌకర్యం ఇంటర్నేషనల్ స్కూల్ కు ధీటుగా ఉండటం విద్యావ్యవస్థ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి నిదర్శనంగా పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, చింతకుంట విజయరమణ రావు, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వేముల వీరేశం, బీర్ల అయిలయ్య, రామచందర్ నాయక్ , అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ సందర్శించారు. శుక్రవారం ఉదయం ఆరుట్ల గ్రామానికి చేరుకున్న వీరికి స్వాగతం పలికిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్మాణం, సౌకర్యాలు, పనితీరు గురించి రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి వివరించారు. ఇంటిగ్రేటెడ్ విద్యా వ్యవస్థ, అధునాతన తరగతి గదులు, ఉచిత బస్సు సౌకర్యం, ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడామైదానం, జిమ్, భోజన సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులను ఆకునూరి మురళి, ఎమ్మెల్యే మల్ రెడ్డి వివరించారు. కార్పొరేట్ విద్యాసంస్థల్ని తలదన్నేలా ప్రభుత్వం నిర్మిస్తున్న పాఠశాలను చూసి ప్రభుత్వ విప్ లు హర్షం వ్యక్తం చేశారు. ఇదే తీరుగా రాష్ట్రంలో 100 చోట్ల తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసినట్లు చెప్పారు. ఇందుకోసం ఆరుట్ల పాఠశాలను నమూనాగా తీసుకోనున్నట్లు తెలిపారు. భావిభారతం అభివృద్ధిపథంలో సాగాలంటే విద్య అతిముఖ్యమని, అందుకోసమే విద్యావ్యవస్థను బాగుచేసి, దేశభవిష్యత్తుకు ప్రభుత్వం బంగారుబాటలు వేస్తుందని చెప్పారు.

**ఇబ్రహీంపట్నం ప్రజల అదృష్టంగా భావిస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.**

రాష్ట్ర విద్యావిప్లవానికి తమ నియోజకవర్గం నుంచి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం ఇబ్రహీంపట్నం ప్రజల అదృష్టంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మార్గదర్శకంగా అత్యున్నత ప్రమాణాలతో ఈ పబ్లిక్ స్కూల్ పూర్తైందని చెప్పారు. విద్యావైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని.... ఈ సారి బడ్జెట్ లో రూ.26వేల కోట్లకు పైగా విద్యకు కేటాయింపులు చేయటమే ఇందుకు నిదర్శనమన్నారు. పేదలందరికీ ఉచితంగా ఉన్నత ప్రమాణాలతో విద్యనందించిన నైపుణ్యం గల యువతను దేశానికి అందించటమే లక్ష్యంగా పనిచేస్తోందని ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని చెప్పారు.

# ధాన్యం నిల్వకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి




నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**విజేత మామడ:** జిల్లాలో రైతుల నుంచి సేకరిస్తున్న ధాన్యం నిల్వ విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా ముందస్తుగా అదనపు స్థలాలను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, గోదాముల లభ్యత, రవాణా సౌకర్యాలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వస్తున్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు లేదా గోదాములకు తరలించాలని సూచించారు. నిల్వ సామర్థ్యం సరిపోని పక్షంలో ప్రైవేట్ గోదాములు, ఇతర ఖాళీ ప్రదేశాలను గుర్తించి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ వేగవంతం చేసేందుకు అవసరమైన మేర లారీలు, హమాలీల సంఖ్యను పెంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కేంద్రాల వద్ద భద్రతా చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రాత్రి సమయాల్లో సరిపడా లైటింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం తూకంలోనూ, రవాణాలోనూ ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు ప్రభుత్వం సమ్మతి

జగ్గారెడ్డి కోరిక మేరకు రూ.42 కోట్ల విడుదలకు ప్రభుత్వం అంగీకారం

3000 ఎకరాలకు గంగ కత్వ ద్వారా సాగునీరు

దశాబ్దాలుగా ఆధునీకరణ కు నోచుకోని నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ

నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఆ శాఖ ఉన్నతాధికారుల తో సెక్రటేరియట్ లో సమావేశమైన జగ్గారెడ్డి

గంగ కత్వ ఆధునీకరణ పనులకు త్వరలో సీఎం రేవంత్ రెడ్డి తో శంఖుస్థాపన



**విజేత,సంగారెడ్డి ప్రతినిధి :** సదాశివపేట మండలం సూరారం గ్రామం నుండి మొదలయ్యే నిజాం కాలం నాటి గంగకత్వ కాలువ ఆధునీకరణకు జగ్గారెడ్డి చొరవతో ఎట్టకేలకు మోక్షం లభించింది. నిజాం కాలం లో నిర్మించిన ఈ కాలువ ఇప్పటివరకు మరమ్మత్తు కు నోచుకోలేదు.దశాబ్దాల పాటు మరమ్మత్తుల కోసం అధికారులు ప్రతిపాదనలు పంపుతున్న పనులకు మోక్షం కలుగలేదు.గంగ కత్వ ఆయకట్టు రైతులు,స్థానిక నేతల కోరిక మేరకు జగ్గారెడ్డి రెండు నెలల క్రితం నీటి పారుదల శాఖ అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆధునీకరణ పనుల కోసం వెంటనే కొత్త ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు.కాలువ ఆధునీకరణ పనులకోసం నీటి పారుదల శాఖ అధికారులు రూ.42 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు.ఆ ప్రతిపాదనలకు ప్రభుత్వం తాజాగా ఆమోదం తెలిపింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులతో సెక్రటేరియట్ లో జగ్గారెడ్డి సమావేశం అయ్యారు. గంగకత్వ కాలువకు చేపట్టబోయే ఆధునీకరణ పనులపై ఈ సమావేశం లో చర్చించారు.

**ఆధునీకరణ పనులు ఇలా...**

గంగ కత్వ కాలువ సదాశివపేట మండలం సూరారం గ్రామం లో ప్రారంభం అయ్యి 11 గ్రామాలను కలుపుతూ సదాశివపేట మండలం లోని మాచిరెడ్డి పల్లి గ్రామం వరకు సుమారు 15 కిలో మీటర్ల పొడవునా విస్తరించి ఉంది. గంగకత్వ కాలువ కు 33 చెరువుల నుండి ఫీడర్ చానల్స్ ఉన్నాయి. ఆధునీకరణ పనుల్లో భాగంగా కాలువకు లైనింగ్ పనులు చేపడతారు. కాలువ పైన అవసరం ఉన్న చోట కొత్త బ్రిడ్జి ల నిర్మాణం, పాత వాటికి మరమ్మత్తు పనులు చేస్తారు. దీనితో పాటు కాలువ పొడవునా తుములకు రిపేర్లు చేస్తారు. ఈ కాలువ పనులు పూర్తయితే 3000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చు.

**సీఎం రేవంత్ రెడ్డి తో శంకుస్థాపన**

సీఎం రేవంత్ రెడ్డి త్వరలో సంగారెడ్డి కి రానున్న నేపథ్యంలో గంగకత్వ పనులకు సైతం సీఎం తో శంకుస్థాపన చేయించేందుకు జగ్గారెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ మేరకు త్వరత గతిన ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశం లో అధికారులకు జగ్గారెడ్డి సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా గంగ కత్వ పనులకు శంకుస్థాపన జరుగుతుందని జగ్గారెడ్డి అధికారులకు వివరించారు.

# విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత వేసవి శిబిరం 2026




**విజేత ,గణపురం:** గణపురం మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల యందు 11 .5 .2026 నుండి 25 .5. 2026 వరకు ఉచిత వేసవి శిబిరం నిర్వహించబడును.100 మంది విద్యార్థులకు మాత్రమే వేసవి శిబిరంలో పాల్గొనే అవకాశం ఉంది.ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొనవచ్చు.11- 5 -2026న తల్లిదండ్రుల అంగీకార పత్రంతో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు మాత్రమే ఉచిత వేసవి శిబిరంలో అవకాశం ఉంటుంది. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం నిర్వహించబడును.ఈ శిబిరంలో విద్యార్థులకు సృజనాత్మకత, లైవ్ స్కిల్స్, ఇండోర్ గేమ్స్, స్టోరీ టెల్లింగ్, కుట్లు అల్లికలు, భారతీయ భాష ఉత్సవాలు, క్విజ్ పోటీలు, స్థానిక సాంప్రదాయక ఆటల పోటీలు నిర్వహించబడును. ముఖ్య గమనిక విద్యార్థినీ విద్యార్థులు ఏ పాఠశాలలో చదువుతున్నప్పటికీ ఈ వేసవి శిబిరంలో ఉచితంగా పాల్గొనవచ్చు. ఉచితంగా జీవన నైపుణ్యాలు పొందుకోవచ్చును. ప్రిన్సిపల్,ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ గణపురం. అదేవిధంగా పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, అటల్ టిక్కరింగ్ ల్యాబ్, మొదలవు వాటిపట్ల ప్రత్యేక అవగాహన కల్పిస్తామని ఆదర్శ మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ ఈ తిరుపతి తెలిపారు.

# బడికని చెరువులో జోరుగా ఉపాధి హామీ పనులు

## సర్పంచి ఆధ్వర్యంలో సాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు

## పర్యవేక్షిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ జముల సాయి





**విజేత మెదక్ :** మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని అన్నారం గ్రామంలోని బడికని చెరువులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జోరుగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ పనులను ఫీల్డ్ అసిస్టెంట్ జమ్మల సాయి దగ్గరుండి పర్యవేక్షిస్తూ కార్మికులతో సమన్వయం చేస్తూ నిర్వహిస్తున్నారు. గ్రామానికి ఎంతో ఉపయోగకరంగా మారనున్న ఈ అభివృద్ధి పనుల్లో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో గ్రామీణ కూలీలు పాల్గొంటున్నారు. చెరువులో పేరుకుపోయిన పూడిక తొలగించడం, చెరువు కట్ట బలోపేతం చేయడం, నీటి ప్రవాహ మార్గాలను శు భ్రపరచడం, చెరువు పరిసరాలను అభివృద్ధి చేయడం వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఎండాకాలంలో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్న సమయంలో ఉపాధి హామీ పనులు గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ కుటుంబాల జీవనోపాధికి తోడ్పడుతున్నారు. ప్రతిరోజూ ఉదయం నుంచే కూలీలు పనుల వద్దకు చేరుకొని సమిష్టిగా శ్రమిస్తూ చెరువును పునరుద్ధరిస్తున్నారు. బడికని చెరువు గత కొన్నేళ్లుగా పూడికతో నిండిపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయింది. వర్షాకాలంలో వచ్చిన నీరు ఎక్కువకాలం నిల్వ ఉండకపోవడంతో రైతులు సాగునీటి సమస్యలను ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచి ప్రత్యేక చొరవ తీసుకొని ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ జముల సాయి ప్రతిరోజూ పనులను పరిశీలిస్తూ కూలీల హాజరు, పనుల నాణ్యత, సమయపాలనపై దృష్టి సారిస్తున్నారు. కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు సాగేందుకు అవసరమైన సూచనలు ఇస్తూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పనులను నిర్వహిస్తున్నారు. చెరువు అభివృద్ధి పూర్తయితే భూగర్భ జలాలు పెరగడంతో పాటు సమీప బావులు, బోర్లు నీటితో నిండే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చెరువులో తొలగిస్తున్న పూడికను రైతులు తమ వ్యవసాయ భూములకు తరలించుకొని భూమి సారాన్ని పెంచుకునేందుకు వినియోగిస్తున్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు గ్రామానికి ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఒకవైపు గ్రామ ప్రజలకు ఉపాధి లభిస్తుండగా మరోవైపు చెరువు అభివృద్ధి కావడం ద్వారా భవిష్యత్తులో సాగునీటి సమస్య తగ్గే అవకాశముందని తెలిపారు. ప్రభుత్వం ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తరించాలని కోరుతున్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు పెరిగిన బీమా లబ్ధిదారులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో అవగాహన కార్యక్రమం






**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం కేంద్రంలోని తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిలో నమోదు చేసుకున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ విధానం ద్వారా అందనున్న లబ్ధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 1 నుంచి మే 10, 2026 వరకు తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న బీమా సదుపాయాలను గణనీయంగా పెంచినట్లు తెలిపారు. సహజ మరణ బీమాను రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షలకు పెంచగా, ప్రమాదవశాత్తు మరణ బీమాను రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు వెల్లడించారు. ఈ పెంపు వల్ల కార్మిక కుటుంబాలకు అత్యవసర సమయంలో ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏఎల్ఓ చందన్, జూనియర్ అసిస్టెంట్ గంగన్న, పీఓటీ గౌరవ అధ్యక్షుడు పవర్ రఘునాథ్, మండల అధ్యక్షుడు కీర్తి రమణ, సెక్రటరీ రాజు, సభ్యులు రాజు, నిర్వతి, ప్రకాశ్, దేవరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు.

# ఆదర్శప్రాయుడు నర్సింలు జ్ఞాపకాలు చిరస్మరణీయం ఘనంగా 5వ వర్ధంతి



**విజేత చేవెళ్ల :** చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామం లో విద్యా కుసుమాలను వికసింపజేసి, ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఆదర్శ ప్రధానోపాధ్యాయులు స్వర్గీయ నర్సింలు 5వ వర్ధంతి సభ గొల్లపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా మరియు భావోద్వేగ భరితంగా జరిగింది. నర్సింలు స సోదరుడు జి.చందు జి యన్ సి ఫౌండేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ స్మరణ సభకు గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు మరియు బంధుమిత్రులు భారీగా తరలివచ్చారు. తొలుత విగ్రహానికి,చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నర్సింలు కేవలం ఒక ఉపాధ్యాయుడే కాదు, క్రమశిక్షణకు నిలువెత్తు రూపం. ఆయన పాఠశాల బాధ్యతలు చేపట్టిన కాలంలో ఎందరో పేద విద్యార్థులకు అండగా నిలిచి, వారి ఉన్నత చదువులకు మార్గదర్శిగా నిలిచారు. గొల్లపల్లి గ్రామ విద్యా చరిత్రలో ఆయన పేరు సువర్ణాక్షరాలతో లిఖించదగ్గది. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన నేర్పిన విలువలు మనందరిలో సజీవంగా ఉంటాయి అని కొనియాడారు.కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు మరియు నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన సాగించిన విద్యా సేవలను గుర్తుచేసుకున్నారు. బంధుమిత్రుల రాకతో సభ ప్రాంగణం ఆయన జ్ఞాపకాలతో నిండిపోయింది. ఆయన పేరు మీద గ్రామ శివారులో నర్సింలు మెమోరియల్ సర్కిల్ అని సైన్ బోర్డు ను ఏర్పాటు చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ ప్రముఖులు, వివిధ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు మరియు బంధుమిత్రులు పాల్గొని తమ ప్రియతమ గురువుకు కన్నీటి వీడ్కోలు పలుకుతూ శ్రద్ధాంజలి ఘటించారు.

# దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాల ఏర్పాటు అభినందనీయం

## ఉండి రోడ్డులో జేసిఐ భీమవరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు....



**విజేత,భీమవరం ;** ఎండల తీవ్రత మధ్య ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ఎంతో అవసరమని, ప్రజల సేవే ప్రధాన లక్ష్యంగా ఇటువంటి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం - ఉండి రోడ్ లోని నానాజీ టైల్స్ షోరూమ్ వద్ద శుక్రవారం జేసిఐ భీమవరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలి వేంద్రాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు ఈ వేసవిలో జాగ్రత్తలు పాటించాలని, ఎక్కువగా నీరు త్రాగుతూ ఉండాలని, జెసిఐ ఇటువంటి మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు ద్వారా ప్రజలకు ఉపశమనం కలుగుతుందన్నారు. జేసిఐ భీమవరం అధ్యక్షుడు జేసీ విజయ్ కానూరి మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే ప్రజలు, పాదచారులకు మజ్జిగతో పాటు మంచినీటిని అందించేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించామని, వేసవి ముగిసే వరకు ఈ చలి వేంద్రం నిరంతరం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో జేసిఐ భీమవరం కార్యదర్శి పవన్ విహార్, కోశాధికారి నాగ శేఖర్, మాజీ అధ్యక్షురాలు దాట్ల అశ్విని, జేసి సెనేటర్ కృష్ణంరాజు, కంచర్ల వంశీ, డా. కొంపెల్ల గోపీనాథ్, దాసరి కృష్ణ ప్రసాద్, రాజేష్ అగర్వాల్, రామ్ మోహన్ రావు, కృష్ణ కాంత్ బొందాడ, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, కారుమూరి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయండి

## మండల విద్యాశాఖ అధికారి పి సాయిబాబు



**విజేత గోపాలపురం :** ఉంగుటూరు మండలం బాదంపూడి లో ఎన్రోల్మెంట్ డ్రైవ్. ఉంగుటూరు మండలం బాదంపూడి నందు ఉంగుటూరు మండల విద్యాశాఖ అధికారి 2 పి .సాయిబాబు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్ శైలజ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, 2026 పదో తరగతి పరీక్షలలో విద్యార్థులు సాధించిన ప్రగతి వివరించడం జరిగినది. ఈ సందర్భంగా 6 గురు ప్రైవేట్ స్కూల్ విద్యార్థులను పాఠశాల నందు చేర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది, నెంబర్ వన్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఆర్. రామకృష్ణ, సి.ఆర్.ఎం.టి రవి కిషోర్, హై స్కూల్ ఎస్.ఎం.సి చైర్మన్ మరియు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్ జనగణన-2027పై అవగాహన ర్యాలీ

## ప్రజలందరూ సహకరించాలని అధికారుల విజ్ఞప్తి




**విజేత మహేశ్వరం :** భారత్ జనగణన--2027 కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మహేశ్వరం మండల కేంద్రంలో గురువారం తహశీల్దార్ చిన్నప్పల నాయుడు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనగణనకు సంబంధించిన బ్యానర్లతో అధికారులు, స్టాఫ్ సిబ్బంది ర్యాలీలో పాల్గొని ప్రజలకు వివరాలు తెలియజేశారు. జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి ఎంతో కీలకమని అధికారులు పేర్కొన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో జనాభా లెక్కలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజలు సరైన సమాచారాన్ని అందించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు

**రెండు దశల్లో జనగణన**

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం జనగణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించనున్నారు. మొదటి దశలో గృహాల జాబితా, గృహ సౌకర్యాల వివరాలు నమోదు చేయనుండగా, రెండో దశలో కుటుంబ సభ్యుల వివరాలు, విద్య, ఉపాధి తదితర అంశాలపై సమాచారం సేకరించనున్నారు.

**డిజిటల్ విధానంలో నమోదు**

ఈసారి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ విధానంలో వివరాలు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సమాచారం సేకరిస్తారని వెల్లడించారు.

**ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం**

"లెక్కలలో ప్రతి మనిషి అభివృద్ధిలో ప్రతి కుటుంబం" అనే నినాదంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ జనగణనలో పాల్గొని సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నరేష్, ఎస్సై రాఘవేందర్, మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, ఆర్ఐలు రాజిరెడ్డి, స్వర్ణకుమారి, జీపీఓ లు తదితరులు పాల్గొన్నారు.

# సుచిత్ర వెంకటేశ్వర ఎన్క్లేవ్‌లో "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమం నిర్వహణ



**విజేత, కుత్బుల్లాపూర్ :-** జీడిమెట్ల 132వ డివిజన్ పరిధిలోని సుచిత్ర వెంకటేశ్వర ఎన్క్లేవ్ గన్ పార్క్‌లో జిహెచ్ఎంసి ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. దోమల నివారణ, డెంగ్యూ వ్యాప్తి నియంత్రణ, పరిసరాల పరిశుభ్రతపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. నిల్వ నీటిని తొలగించడం, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, దోమల పెరుగుదలకు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి శుభ్రపరచడం వంటి అంశాలపై అధికారులు సూచనలు చేశారు. ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించడం ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఒ హెల్త్ సీఎంసీ జోనల్ కమిషనర్ తిప్పరి యాదయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్ కిషోర్, ఎంటమాలజీ టీమ్ సభ్యులు కాలనీ అసోసియేషన్ సభ్యులు కృష్ణ కిరణ్, రంగారావు, శేషగిరి, రవి, దినేష్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి, సుధాకర్ గౌడ్ పాల్గొన్నరు

# రాజముద్ర పాసు పుస్తకాలతో రైతన్నల భూములకు రక్షణ

## మీ భూమి-మీ హక్కు రైతులకు, భూ యజమానులకు ప్రభుత్వం ఇచ్చే భరోసా....

## మెంటేపూడి గ్రామంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు...



**విజేత,భీమవరం;** ఇకపై భూ యజమానులకు సంబంధించిన పాసుపుస్తకాలపై రాజముద్ర ఉంటుందని, మీభూమి మీ హక్కు అని, పాసు పుస్తకాలను ద్వారా రైతన్నల భూములకు సంపూర్ణ రక్షణ లభిస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండలం మెంటేపూడి గ్రామంలో శుక్రవారం మీ భూమి మీ హక్కు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు ఎమ్మెల్యే అంజిబాబు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ మీ భూమి-మీ హక్కు రైతులకు, భూ యజమానులకు ప్రభుత్వం ఇచ్చే భరోసా అని, ఆస్తి అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగ బద్ధ హక్కు అని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో వ్యక్తిగత ఫోటోలతో ముద్రించిన పాసు పుస్తకాలు ఇవ్వడం వల్ల అనేక సాంకేతిక, న్యాయ సంబంధిత సమస్యలు తలెత్తాయని, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారిక రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను అందజేస్తూ భూ యజమానులకు హక్కులపై సంపూర్ణ భరోసాను కల్పిస్తోందన్నారు. అనంతరం రైతులకు ఎమ్మెల్యే అంజిబాబు పాస్ పుస్తకాలనుఅందించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కూటమి నాయ కులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం మహిళల పక్షపాతి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



మహిళలకు వడ్డీ లేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 ల కు పెంపు కెఎల్ఆర్

**విజేత మహేశ్వరం :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయి. ఆడపడుచుల ఆర్థిక శక్తి పెంచేందుకు వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచినట్లు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ.10లక్షల వరకు ఇచ్చే వడ్డీ లేని రుణాలను తెలంగాణ ప్రభుత్వమే భరిస్తుందని ఆయన చెప్పారు. దాదాపు వడ్డీకే రూ.2500కోట్లను చెల్లించనుంది.2026-27 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.27వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని స్పష్టం చేశారు.వడ్డీ వ్యాపారుల కోరల నుంచి రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. స్వయం సహాయ బృందాలు చిరు వ్యాపారంతో ఉన్నత స్థితికి రావాలని లక్ష్మారెడ్డి,ఆకాంక్షించారు. మొత్తం 4.37లక్షల స్వయం సహాయ బృందాల్లో దాదాపు 46 లక్షల 68 వేల మంది సభ్యులు ఉన్నారు.ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక ఆడపడుచులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. మహాలక్ష్మీ, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, సోలార్ ప్లాంట్లు, గృహజ్యోతి, ఇందిరా మహిళా శక్తి, కల్యాణలక్ష్మీ అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# జూన్ నుంచి కొత్త పింఛన్లు - తోట సీతారామలక్ష్మి





**విజేత,భీమవరం;** ఏపీలో కొత్త పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నవారికి కూటమి ప్రభుత్వం శుభవార్త అందించనున్నదని మాజీ ఎంపీ, భీమవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి తెలిపారు. భీమవరం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్లో నియోజకవర్గ ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించిన సీతారామలక్ష్మీ మాట్లాడుతూ జూన్ 1 నుంచి నూతన పెన్షన్ల మంజూరుకి కుటమి ప్రభుత్వం సిద్ధమవుతుందని మొదటగా వితంతువులకు తరువాత అంగ వికలాంగులకు, వృద్ధాప్య మరియు ఇతర పెన్షన్లకు అవకాశం కల్పించనున్నారని తెలిపారు.టిడిపి రాష్ట్ర మాజీ కోశాధికారి మెంటే పార్ధసారధి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం అభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ప్రతి శుక్రవారం ప్రజల నుండి వినతలు స్వీకరిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వచ్చినవారికి భోజనం వసతి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఏఎంసి మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు మాట్లాడుతూ మాదృష్టికి తీసుకువచ్చిన వితంతు పెన్షన్లు, వయోవృద్ధుల పెన్షన్లు,గత వైసిపి ప్రభుత్వంలో వివిధ కారణలవల్ల నిలిపివేసిన పెన్షన్ల అర్జీలు పరిష్కారానికి ప్రభుత్వపరంగా కృషి చేస్తున్నామన్నారు. డైరెక్టర్ పామర్తి వెంకటరామయ్య, ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండి షబీనా మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం ప్రతి శుక్రవారం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రజావేదిక కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని ప్రతి అర్జీపై ప్రభుత్వ అధికారులతో సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.ఈసమావేశంలో టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్ తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు బీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు మద్దుల రాము భీమవరం మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు కొయ్యలగడ్డ గణపతి కోళ్ల సీతారాం, వీరవాసరం మండల ప్రధాన కార్యదర్శి వీరవల్లి శ్రీనివాస్ భీమవరం పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గొలగాని రమేష్ ఉపాధ్యక్షుడు చెరుకు తిరుపతిరావు టిడిపి నాయకులు మాదాసు కనకదుర్గ గంధం రాధాకుమారి అంబళ్ళ జోగేశ్వరి నేదునూరి గంగాధర్ ఎండి ఫిరోజ్ గొంతేన రమణ శ్రీనివాస్ విజ్జురోతు రాఘవులు మల్లుల పరమేశ్వర్ డివిఎస్ఎన్ రాజు జవ్వాది గణేష్ నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు టిడిపి గ్రామ వార్డ్ కమిటీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పైకాజీనాథ్ మహారాజ్ 46వ పుణ్యతిథి





**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:**ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని భూర్కపల్లి గ్రామ పరిధిలో శ్రీ శ్రీ శ్రీ పైకాజీనాథ్ మహారాజ్ 46వ పుణ్యతిథి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి గురుదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభంలో గురుదేవుని విగ్రహానికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు చేసి వేదమంత్రాల నడుమ పూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు "పైకాజీనాథ్ మహారాజ్ కి జై" అంటూ నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. భజనలు, కీర్తనలు, సంకీర్తనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పుణ్యతిథి సందర్భంగా మహారాజ్ గారి సేవలను, ఆయన చూపిన ఆధ్యాత్మిక మార్గాన్ని పెద్దలు, భక్తులు స్మరించుకున్నారు. గ్రామ ప్రజల ఐక్యత, భక్తి భావనకు ఈ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా, వేలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మహిళలు, యువకులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఏర్పాట్లను విజయవంతం చేశారు.ఈ వేడుకలకు సమీప గ్రామాల ప్రజలతో పాటు గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భూర్కపల్లి గ్రామంలో నిర్వహించిన ఈ పుణ్యతిథి వేడుకలు భక్తి, సంప్రదాయం, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచాయి.

# జవహర్ నవోదయ క్యాంపస్ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష






**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జక్రాన్ పల్లి మండలం కలిగోట్ లో నెలకొల్పనున్న జవహర్ నవోదయ విద్యాలయ కొత్త క్యాంపస్ భవన నిర్మాణం పనుల పురోగతిపై కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతతో వేగంగా జరిపించాలని, విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జవహర్ నవోదయ ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి.జోజి బాబు, డిఈఓ అశోక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఈనెల 11న జనగణన క్షేత్రస్థాయి సర్వేకు కిట్లు పంపిణీ

## యలాల మండలం ఎమ్మార్వో వెంకటస్వామి

**విజేత తాండూరు :** ఈనెల 11 నుంచి జూన్ 9 వరకు జరగనున్న మొదటి దశ ఇంటింటి జనాభా గణన 2026 కోసం ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ ప్రక్రియలో భాగంగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా యాలాల మండలం ఎమ్మార్వో వెంకటస్వామి సూపర్వైజర్లకు అవసరమైన క్షేత్రస్థాయి సర్వే నిర్వహించే సిబ్బందికి మెటీరియల్ కిట్లు, గుర్తింపు కార్డులను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎమ్మార్వో వెంకటస్వామి కిట్లు పంపిణీ సూపర్వైజర్ల కు ఇట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ విజయ్, పరమేశ్వర్, గులాబ్ సింగ్, బాలకృష్ణ, పరమేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



**విజేత : తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశరథ హాజరై మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన నరేంద్ర మోడీ బహిరంగ సభ సికింద్రాబాద్ పెరేడ్ గ్రామంలో ఘనంగా జరుగుతుందని అన్నారు. మోడీ మూడవసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణలో అడుగుపెట్టిన చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మి నారాయణ గౌడ్, రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు చాంద్ పాషా సీనియర్ యాట పెంటయ్య కందుకూరి చల్మయ్య, భానోత్ శత్రు నాయక్, దానబోయిన సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లా నర్సింహ యాదవ్, జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి మలోత్ రమేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి భీనారం కనకయ్య, యువ మోర్చా జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్, మోత్కుపల్లి బిక్షపతి ,చిలుకూరి రమేష్, నరేష్ నాయక్ ,కనుగంటి భాను యాదవ్, రాజేందర్ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రధాని సభను విజయవంతం చేయాలి



## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఈనెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే ప్రధాని నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని మిర్చి కంపౌండ్ రోడ్లో శు క్రవారం వాల్ పెయింటింగ్ వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో సుమారు 8 వేల కోట్ల తో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని తెలిపారు. 10న సాయంత్రం 5 గంటలకు జరిగే బహిరంగ సభకు ఇందూరు జిల్లా, నగర వాసులు భారీగా తరలిరావాలన్నారు. దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న మోడీకి ఘనంగా ఆహ్వానం పలకాలన్నారు. మూడోసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన తర్వాత తొలిసారి రాష్ట్రానికి వస్తున్నారని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ లో విజయం సాధించిన తర్వాత దేశవ్యాప్తంగా బీజేపీ కి మరింత ఆదరణ పెరింగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇల్లెందుల ప్రభాకర్, దాంపల్లి మురళీ, బంటు ప్రవీణ్, కైరంకొండ మురళి తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల రాజకీయ ప్రస్థానానికి 40 వసంతాలు

## సత్తుపల్లిలో వేడుకలు ఘనంగా...



**విజేత, సత్తుపల్లి :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ ప్రవేశం చేసి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన రాజకీయ పుట్టినిల్లైన సత్తుపల్లిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ తుమ్మల అభిమాన వారోత్సవాలు స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగానికి లోనై మాట్లాడుతూ, "సత్తుపల్లి ప్రజల రుణాన్ని ఎప్పటికీ తీర్చుకోలేం. మంత్రి తుమ్మల ఏ శాఖలో ఉన్నా, ఏ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించినా ఆయన ధ్యాస, శ్వాస ఎప్పుడూ సత్తుపల్లి అభివృద్ధిపైనే ఉంటుంది" అని పేర్కొన్నారు. సమావేశంలో గత 40 ఏళ్లుగా తుమ్మలతో కలిసి రాజకీయ ప్రయాణం సాగించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.అలాగే, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై రూపొందించిన ఏఐ ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీనిని అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు ఆసక్తిగా వీక్షించారు. 40 వసంతాల వేడుకల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తుమ్మల అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు..

# కోండ్రు కోట, జిల్లెళ్ళగూడెం గ్రామలలో పిసా చట్టంపై అవగాహన కార్యక్రమం



**విజేత పోలవరం :** కోండ్రు కోట, జిల్లెల్లగూడెం గ్రామ పంచాయతీ నందు పోలవరం ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో, వి సంతోష్ కుమార్ పీసా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి.సుమలత పీసా కోఆర్డినేటర్ ఏలూరు, ఎం. నరేష్ పీసా కోఆర్డినేటర్ పార్వతీపురం మాన్యం ఆధ్వర్యంలో కోండ్రు కోట, జిల్లెల్లగూడెం గ్రామ ప్రజలకు పీసా చట్టం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ పీసా చట్టం యొక్క అవశ్యకత,పీసా చట్టం ను అనుసరించి గిరిజనులకు జరిగే ప్రయోజనాలు తదితర అంశాల గురించి గ్రామ ప్రజలకు వివరించడం జరిగినది, ఈ కార్యక్రమంలో పోలవరం మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీనివాస బాబు పాల్గొని స్వచ్ఛ రథం, ఎస్ డబ్ల్యు పి సి నిర్వహణ,ప్రభుత్వ పనితీరుపై ప్రభుత్వం వారు నిర్వహించే ఐ వి ఆర్ ఎస్ పై అవగాహన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ ఎల్.రవికుమార్, కోండ్రు కోట గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎల్ .సత్య నారాయణ, పంచాయతీ అభివృద్ధి అధికారి జి.దుర్గా ప్రసాద్, కోండ్రు కోట గ్రామ పీసా కమిటీ సభ్యులు పి.బుచ్చిబాబు, టి.రాజు, శ్రీను, ఎం.సింహాచలం. (ఎన్జీవో) జి.అనిల్ కుమార్,గ్రామ సచివాలయం సిబ్బంది, ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంద్,గ్రామ పంచాయతీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి పిఏసిఎస్ చైర్మన్ గా ఎన్నికైన చింతల వెంకటరామిరెడ్డి!

## ఆర్డర్ కాపీ అందజేసిన పిఏసిఎస్ సీఈవో గొల్ల మధు యాదవ్!!





**విజేత, శివంపేట :** శివంపేట మండలంలో మరోసారి పిఏసిఎస్ చైర్మన్ గా చింతల వెంకటరామిరెడ్డి పదవి బాధ్యతలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పిఏసిఎస్ సీఈవో మధు ఆర్డర్ కాపీని అందజేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సీఈవో మధు ఆర్డర్ కాపీని శివంపేట మండల పి ఎస్ సి ఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ మండల రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని, నాతోపాటు పాలకవర్గం కూడా రైతుల సంక్షేమం కోసమే కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి మరియు పిఏసిఎస్ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, మాధవరెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సుధీర్ రెడ్డి, మరియు వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ సర్పంచులు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దుండిగల్ సర్కిల్-59లో వెలుస్తున్న అక్రమ షెడ్లు

## టౌన్‌ప్లానింగ్ అధికారుల అండతో

## పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు..అక్రమ షెడ్లకు చెక్ పడేనా..?







**విజేత, దుండిగల్ :-** దుండిగల్ సర్కిల్-59 పరిధిలో అక్రమ షెడ్ల నిర్మాణాలు రోజురోజుకు పెరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సిఎంసి టౌన్‌ప్లానింగ్ విభాగంలో కొంతమంది అధికారులు, చైన్‌మెన్‌ల సహకారంతోనే అనుమతులు లేకుండా భారీ షెడ్లు,వెలుస్తున్నాయనే విమర్శలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి.ఇటీవల దుండిగల్ సర్కిల్‌కు కొత్త డిప్యూటీ కమిషనర్ బాధ్యతలు స్వీకరించడంతో ప్రజల్లో కొంత ఆశాభావం వ్యక్తమవుతోంది. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటారా..? టౌన్‌ప్లానింగ్ వ్యవస్థలో ఉన్న అవకతవకలకు చెక్ పెడతారా..? అనే చర్చలు సాగుతున్నాయి.ప్రత్యేకంగా వ్యవసాయ భూములు, ఓపెన్ ప్లాట్లు, రోడ్డు పక్కన ఉన్న స్థలాల్లో అక్రమంగా షెడ్లు వెలుస్తున్నాయని, ఫిర్యాదులు చేసినా స్పందన లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరు బిల్డర్లు, వ్యాపారుల నుంచి భారీగా వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.కొత్త డిప్యూటీ కమిషనర్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమ నిర్మాణాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే టౌన్‌ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది పాత్రపై కూడా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.దుండిగల్ సర్కిల్‌లో అక్రమ షెడ్ల వ్యవహారం ఎటు దారి తీస్తుందో చూడాలి.

# అదృశ్యమైన యువతి పై కేసు నమోదు



**విజేత, ములకలపల్లి :** ములకలపల్లి మండల కేంద్రంలోని భగత్ సింగ్ నగర్‌కు చెందిన ఓ యువతి అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై మధు ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తాళ్ల తేజస్విని (20) పాల్వంచలోని ఓ డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతోంది. గురువారం కళాశాలలో పని ఉందని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన ఆమె శుక్రవారం వరకు తిరిగి రాలేదు.కుటుంబ సభ్యులు చుట్టుపక్కల బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఆందోళన చెందిన తండ్రి కన్నయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై మధు ప్రసాద్ పేర్కొన్నారు. ఆచూకీ తెలిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై మధు ప్రసాద్ కోరారు.

# తణుకులో మాయలేడీ మోసం

తణుకులో ప్రకంపనలు సృష్టిస్తున్న గోల్డ్ బిస్కెట్ స్కామ్....

మాయలేడి స్నేహలత, దుర్గాప్రసాద్ దంపతుల బాగోతాన్ని బయటపెట్టిన బాధితులు....

టీచర్లు, బ్యూటీషియన్లే లక్ష్యంగా కిలాడీ జంట మాయాజాలం....

డీఎస్పీ స్థాయి విచారణకు బాధితుల డిమాండ్....





**విజేత,తణుకు;** పశ్చిమగోదావరి జిల్లా తణుకులో మాయ లేడీ మోసం కలకలం రేపింది. తక్కువ ధరకే బంగారం లక్షకు 40 వేల వడ్డీ అంటూ భారీ మోసం సుమారు 25నుండి 30మంది బాధితులు మాయలేడి స్నేహలత, దుర్గాప్రసాద్ దంపతుల బాగోతాన్ని బయటపెట్టిన బాధితులు సుమారు 25 మంది మహిళల నుంచి 25 కోట్ల రూపాయల మేర వసూళ్లు టీచర్లు, బ్యూటీషియన్లే లక్ష్యంగా కిలాడీ జంట మాయాజాలం.65 లక్షల నగదు,90 కాసుల బంగారం పోగొట్టుకున్న ఉష,రమ్య డబ్బులు అడిగితే మార్ఫింగ్ ఫోటోలతో బ్లాక్ మెయిల్ చేస్తున్నరంటూ భాదితులు ఆరోపణ ఫిబ్రవరిలో పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదంటూ బాధితుల విమర్శ.బాధితులకు అండగా దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు చోల్ల రాజు బాధితు లకు అండగా నిలిచారు.అనంతరం దళిత ఐక్యవేదిక కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాలు ఎక్కువవుతున్న నేపథ్యంలో ఇటువంటి ఘరానా మోసాలు ఎక్కువ అయ్యాయని వారు తెలిపారు. వీలైనంత త్వరలో పోలీస్ డిపార్ట్మెంట్ వారిచే విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చారు.ముఖ్యంగా చదువుకున్న యువతే ఇటువంటి మోసాలకు పాల్పడడం అనేది చాలా బాధాకరం ముఖ్యంగా ఉద్యోగస్తులు మరియు వ్యాపారస్తులు ఇటువంటి సైబర్ మోసాలకు దూరంగా ఉండాలని వారు తెలిపారు.

# సమ్మర్‌లో చిన్నారుల రక్షణకు ఏం చేస్తున్నారు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే



ఎండలు క్రమంగా ఊపందుకుంటున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావం మనందరిపై ఉన్నప్పటికీ ముఖ్యంగా చిన్న పిల్లలపై ఇది చాలా తీవ్రంగా ఉంటుంది. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే మొటిమలు రావడమే కాకుండా చర్మం కందిపోయే ప్రమాదం ఉంది. మన చిన్నారిని ఎండల తాకిడి నుండి ఎలా కాపాడుకోవాలో చూద్దాం.

### పాటించాల్సిన నియమాలు

వేసవిలో పిల్లలను శుభ్రంగా ఉంచడం మొదటి ప్రాధాన్యత కావాలి. ఇందుకోసం ప్రతిరోజూ స్నానం చేయించడం తప్పనిసరి. ఇలా చేయడం వల్ల వారు ఉత్సాహంగా ఉండటమే కాకుండా వారికి మంచి రిఫ్రెష్ మెంట్ లభిస్తుంది. ప్రతిరోజూ సబ్బు లేదా షాంపూ వాడాల్సిన అవసరం ఉండదు. ఇది చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు

పిల్లలకు వేసే దుస్తుల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వేసవిలో బిగుతుగా ఉండే దుస్తులు అస్సలు వేయకూడదు. వేసవిలో పిల్లలకు తగినంత నీరు లేదా ద్రవ పదార్థాలు అందేలా చూడాలి. మీ చిన్నారి ఆరోగ్యం పట్ల మీరు తీసుకునే శ్రద్ధ వారి భవిష్యత్తుకు పునాది అని గుర్తించాలి.

# ఫ్రిజ్‌లో ఉన్నా ఆహారం పాడవుతోందా వేసవిలో వంటకాలు తాజాగా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోండి



ఎండలు ముదురుతున్న కొద్దీ మన చుట్టూ ఉన్న వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తాయి. వేసవిలో కేవలం దాహం ఇంకా అలసట మాత్రమే కాదు ఆహారం నిల్వ చేయడం కూడా ఒక పెద్ద సవాలుగా మారుతుంది. అధిక ఉష్ణోగ్రతలు ఇంకా తేమ కారణంగా మనం తినే పదార్థాల్లో బ్యాక్టీరియా శరవేగంగా వృద్ధి చెందుతుంది. దీనివల్ల ఆహారం చాలా త్వరగా పాడైపోయి విషపూరితంగా మారుతుంది. పర్యవసానంగా ఫుడ్ పాయిజనింగ్, డయేరియా వంటి తీవ్రమైన జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ఈ ప్రమాదకర పరిస్థితుల నుండి మనల్ని మనం కాపాడుకోవాలంటే వంటింట్లో మనం చేసే పనుల పట్ల ఎంతో అప్రమత్తంగా ఉండాలి. సాధారణంగా వేసవి కాలంలో వాతావరణంలోని వేడి వల్ల ఆహారంలోని కొవ్వులు విచ్ఛిన్నమై దుర్వాసన వస్తుంటాయి. ముఖ్యంగా పాలు, పప్పులు ఇంకా మాంసం వంటి ప్రోటీన్ అధికంగా ఉండే పదార్థాలపై బ్యాక్టీరియా ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. ఆహారాన్ని ఎక్కువ సేపు బయట ఉంచి ఆ తర్వాత ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల కూడా అది త్వరగా పాడవుతుంది. అందుకే రిఫ్రిజిరేటర్ ఉష్ణోగ్రతను ఎప్పుడూ 1 నుండి 4 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉండేలా చూసుకోవాలి. వండిన ఆహారాన్ని రెండు గంటలలోపు ఫ్రిజ్‌లో పెట్టడం మంచిది. అయితే వేడి వేడి పదార్థాలను నేరుగా ఫ్రిజ్‌లో పెట్టకుండా గది ఉష్ణోగ్రతకు వచ్చే వరకు చల్లారనివ్వాలి. లేదంటే ఫ్రిజ్ లోపల ఉష్ణోగ్రత పెరిగి ఇతర వస్తువులు కూడా పాడయ్యే అవకాశం ఉంది.

### ఫ్రిజ్ లో వద్దు

చాలామంది చేసే పొరపాటు ఏంటంటే.. బంగాళాదుంపలు, ఉల్లిపాయలు ఇంకా వెల్లుల్లిని ఫ్రిజ్‌లో పెట్టడం. నిజానికి వీటిని ఫ్రిజ్‌లో పెడితే తేమ వల్ల అవి త్వరగా కుళ్ళిపోతాయి. వీటిని ఎప్పుడూ గాలి తగిలే పొడి ప్రదేశంలోనే నిల్వ చేయాలి. అలాగే ఫ్రిజ్‌ను వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవడం చాలా అవసరం. మురికిగా ఉన్న ఫ్రిజ్ బ్యాక్టీరియా వృద్ధికి కేంద్రంగా మారుతుంది. ఆహారాన్ని నిల్వ చేసేటప్పుడు ఎప్పుడూ గాలి చొరబడని డబ్బాలను మాత్రమే వాడాలి. పాత ఆహార పదార్థాలను కొత్తగా వండిన వాటితో కలపడం వల్ల కూడా ఇన్ఫెక్షన్లు త్వరగా వ్యాపిస్తాయి. కాబట్టి తాజాగా ఉన్నవాటిని విడిగా ఉంచడమే క్షేమం. పండ్లు ఇంకా కూరగాయల విషయంలో మరిన్ని జాగ్రత్తలు అవసరం. ఆకుకూరలను కడిగి బాగా ఆరబెట్టిన తర్వాత పేపర్ టవల్‌లో చుట్టి నిల్వ చేస్తే ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కోసిన పండ్లను వెంటనే తినేయాలి లేదా గాలి చొరబడని డబ్బాలో పెట్టి ఫ్రిజ్‌లో ఉంచాలి. ఇక మాంసాహారం విషయానికి వస్తే మాంసం, చేపలు ఇంకా గుడ్లను ఇతర వంటకాలతో కలవకుండా విడివిడిగా భద్రపరచాలి. వేసవిలో వండని మాంసం నుండి వెలువడే బ్యాక్టీరియా వండిన పదార్థాలకు సోకకుండా చూసుకోవడం అత్యంత కీలకం. ఇది ఆహారం కలుషితం కాకుండా కాపాడుతుంది.

### పదేపదే వేడి చేయొద్దు

ఆహారాన్ని పదేపదే వేడి చేసే అలవాటును మానుకోవాలి. ఒకటి కంటే ఎక్కువసార్లు వేడి చేయడం వల్ల ఆహారం యొక్క నాణ్యత ఇంకా భద్రత రెండూ దెబ్బతింటాయి. వంట చేయడానికి ఇంకా వడ్డించడానికి ఎప్పుడూ శుభ్రమైన పాత్రలను మాత్రమే వాడాలి. చేతులు కూడా శుభ్రంగా కడుక్కోవడం వల్ల బ్యాక్టీరియా వ్యాప్తిని అరికట్టవచ్చు. వేసవిలో ఆహారం పట్ల తీసుకునే ఇటువంటి చిన్న చిన్న జాగ్రత్తలు మనల్ని పెద్ద ఆరోగ్య సమస్యల నుండి రక్షిస్తాయి. ప్రకృతి సిద్ధంగా లభించే ఆహారాన్ని పద్ధతి ప్రకారం నిల్వ చేసి తీసుకోవడం ద్వారా ఈ వేసవిని ఆరోగ్యంగా గడపవచ్చు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని గుర్తించి మెలిగితే ఎటువంటి ఇబ్బందులు ఎదురుకావు.

# పచ్చి కొబ్బరి అటుకుల ఉండలు.. ఇలా చేసి తింటే రుచికి ఇంటిల్లిపాది ఫిదా











పచ్చి కొబ్బరి అటుకుల ఉండలు పిల్లలకు బలాన్ని ఇస్తాయి. కాబట్టి, మీరు కూడా మీ ఇంట్లో ఈ స్వీట్ రెసిపీని ట్రై చేసి వారికి రోజుకొకటి పెట్టండి ఎంతో ఇష్టంగా తింటారు. ఎలా చేయాలో ఇక్కడ చదివి తెలుసుకుందాం.. కావాల్సిన పదార్థాలు: ఒక కప్పు అటుకులు, ఒక కప్పు పచ్చి కొబ్బరి తురుము అర కప్పు బెల్లం తురుము, రెండు టేబుల్ స్పూన్స్ నెయ్యి , ఒక టేబుల్ స్పూన్ యాలకుల పొడి , 10 జీడిపప్పు, 10 కిస్మిస్ లు తీసుకోవాలి. కావాల్సిన పదార్థాలు: ఒక కప్పు అటుకులు, ఒక కప్పు పచ్చి కొబ్బరి తురుము అర కప్పు బెల్లం తురుము, రెండు టేబుల్ స్పూన్స్ నెయ్యి , ఒక టేబుల్ స్పూన్ యాలకుల పొడి , 10 జీడిపప్పు, 10 కిస్మిస్ లు తీసుకోవాలి.

1 / 5

మీరు ముందుగా ఒక కప్పు అటుకులను తీసుకుని పాన్‌లో వేసి మీడియం మంటపై బాగా వేయించాలి. అది చల్లారిన తర్వాత మిక్సీలో వేసి వాటిని పొడిలాగా చేసుకోవాలి. ఇక ఇప్పుడు అదే పాన్‌లో కొద్దిగా నెయ్యి వేసి 10 జీడిపప్పు, కిస్మిస్ కూడా వేయించాలి. మీరు ముందుగా ఒక కప్పు అటుకులను తీసుకుని పాన్‌లో వేసి మీడియం మంటపై బాగా వేయించాలి. అది చల్లారిన తర్వాత మిక్సీలో వేసి వాటిని పొడిలాగా చేసుకోవాలి. ఇక ఇప్పుడు అదే పాన్‌లో కొద్దిగా నెయ్యి వేసి 10 జీడిపప్పు, కిస్మిస్ కూడా వేయించాలి.

2 / 5

ఇక ఇప్పుడు బెల్లం తురుమును తీసుకుని దానిలో బాగా కరిగించి పాకంలాగా చేసుకుని దీనిలో ఒక కప్పు పచ్చి కొబ్బరి తురుమును వేసి గరిటెతో కానీ చేతితో కానీ బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. ఇక ఇప్పుడు బెల్లం తురుమును తీసుకుని దానిలో బాగా కరిగించి పాకంలాగా చేసుకుని దీనిలో ఒక కప్పు పచ్చి కొబ్బరి తురుమును వేసి గరిటెతో కానీ చేతితో కానీ బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి.

3 / 5

ఆ తరువాత చివర్లో ఒక కప్పు అటుకుల పొడి వేసి దీనిలో మిక్స్ అయ్యేలా కలపాలి. ఆ తర్వాత యాలకుల పొడి, జీడిపప్పు, 10 కిస్మిస్ వేసి కలిపి దించేయాలి. ఇది వేడిగా ఉన్నప్పుడే చేతులతో చిన్న చిన్న ఉండలుగా చేసుకుని ప్లేట్ లో పెట్టుకోవాలి. ఆ తరువాత చివర్లో ఒక కప్పు అటుకుల పొడి వేసి దీనిలో మిక్స్ అయ్యేలా కలపాలి. ఆ తర్వాత యాలకుల పొడి, జీడిపప్పు, 10 కిస్మిస్ వేసి కలిపి దించేయాలి. ఇది వేడిగా ఉన్నప్పుడే చేతులతో చిన్న చిన్న ఉండలుగా చేసుకుని ప్లేట్ లో పెట్టుకోవాలి.

4 / 5

అంతే, వేడి వేడి పచ్చి కొబ్బరి అటుకుల ఉండలు రెడీ. ఇవి పిల్లలకు బలాన్ని ఇస్తుంది. కాబట్టి, ఈ రెసిపీని ఇంట్లో ట్రై చేసి పెట్టి వారికి రోజుకొకటి పెట్టండి. ఎంతో ఇష్టంగా తింటారు. అంతే, వేడి వేడి పచ్చి కొబ్బరి అటుకుల ఉండలు రెడీ. ఇవి పిల్లలకు బలాన్ని ఇస్తుంది. కాబట్టి, ఈ రెసిపీని ఇంట్లో ట్రై చేసి పెట్టి వారికి రోజుకొకటి పెట్టండి. ఎంతో ఇష్టంగా తింటారు.

# బ్లాక్ కాఫీతో కేలరీలు మంచులా కరిగిపోవాలా గ్రీన్ టీ వర్సెస్ బ్లాక్ కాఫీ ఏది బెస్ట్




నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత పెరిగింది. బరువు తగ్గడం కోసం డైట్ చేసేవారు, జిమ్‌కు వెళ్లేవారు ఎక్కువగా 'గ్రీన్ టీ' లేదా 'బ్లాక్ కాఫీ'ని ఆశ్రయిస్తుంటారు. ఈ రెండూ కూడా తక్కువ కేలరీలు కలిగి ఉండి, శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తాయి. కానీ, మీ శరీరతత్వానికి ఏది సరిపోతుంది? వేగంగా కొవ్వును కరిగించే సత్తా దేనికి ఉంది? అనే సందేహాలకు సమాధానం ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. గ్రీన్ టీలోని యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యానికి రక్షణగా నిలిస్తే, బ్లాక్ కాఫీలోని కెఫీన్ తక్షణ శక్తిని అందిస్తుంది. ఒకటి పొట్ట చుట్టూ ఉన్న కొవ్వును నిదానంగా కరిగిస్తే, మరొకటి వ్యాయామం చేసే సమయంలో మీ శారీరక సామర్థ్యాన్ని పెంచుతుంది. ఆకలిని నియంత్రించడంలో, కేలరీలను దహించడంలో ఈ రెండింటి మధ్య ఉన్న పోరాటంలో విజేత ఎవరు వైద్య నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు చూద్దాం.

**1. గ్రీన్ టీ**

ముఖ్య పదార్థం: ఇందులో జు+జ+ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది వ్యాయామం చేసేటప్పుడు కొవ్వు కణాలను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడుతుంది.

కెఫీన్: ఇందులో కెఫీన్ తక్కువగా ఉండటం వల్ల గుండెపై ఒత్తిడి పడదు. ఎసిడిటీ సమస్య ఉన్నవారికి ఇది ఉత్తమ ఎంపిక.

ప్రయోజనం: ఇది నిదానంగా కానీ, దీర్ఘకాలికంగా బరువు తగ్గడానికి మరియు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి తోడ్పడుతుంది.

**2. బ్లాక్ కాఫీ**

ముఖ్య పదార్థం: ఇందులో కెఫీన్ అధికంగా ఉంటుంది. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రేరేపించి, మెటబాలిజంను 3-11% వరకు వేగవంతం చేస్తుంది.

**శక్తి ప్రదాత:** వ్యాయామానికి ముందు బ్లాక్ కాఫీ తాగడం వల్ల శక్తి స్థాయిలు పెరిగి, ఎక్కువ సేపు వర్కౌట్ చేసే సామర్థ్యం వస్తుంది.

ఆకలి నియంత్రణ: ఇది ఆకలిని కలిగించే హార్మోన్లను తాత్కాలికంగా అణచివేస్తుంది, దీనివల్ల తక్కువ ఆహారం తీసుకుంటారు.

ఏది ఎంచుకోవాలి మీరు వేగంగా కేలరీలను దహించాలనుకుంటే: బ్లాక్ కాఫీ ఉత్తమం. ఇది విశ్రాంతి సమయంలో కూడా ఎక్కువ కేలరీలను ఖర్చు చేసేలా చేస్తుంది.

**మీకు ఎసిడిటీ లేదా నిద్రలేమి సమస్యలు ఉంటే:** గ్రీన్ టీ సురక్షితమైన మార్గం. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో కూడా మేలు చేస్తుంది. ఏది తాగినా పరిమితంగా తీసుకోవడం ముఖ్యం. బ్లాక్ కాఫీని మరీ రాత్రిపూట తాగడం వల్ల నిద్రకు భంగం కలగవచ్చు. మీ జీవనశైలికి మరియు మీ శరీర అవసరాలకు అనుగుణంగా సరైన పానీయాన్ని ఎంచుకుని, క్రమబద్ధమైన వ్యాయామంతో మీ ఫిట్‌నెస్ లక్ష్యాలను చేరుకోండి. ఇది కేవలం సమాచారం మాత్రమే. సంస్థ దీనికి బాధ్యత వహించదు.

## పనీర్ వర్సెస్ గుడ్లు.. బ్రేక్ ఫాస్ట్‌లో ఏది బెస్ట్..?

## అసలు విషయం తెలిస్తే అవాక్కే..




బ్రేక్‌ఫాస్ట్‌లో గుడ్లు, పనీర్.. ఈ రెండింటిలో ఏది బెస్ట్ అనే చర్చ ఎప్పుడూ ఉంటుంది. రెండూ ప్రోటీన్ నిండిన ఆహారాలే. అయితే బరువు తగ్గడానికి, కండరాల పెరుగుదలకు, రోజంతా శక్తి కోసం ఈ రెండింటిలో దేనిని ఎంచుకోవాలి..? గుడ్లను ఎందుకు పూర్తి ప్రోటీన్ అంటారు? పనీర్ మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఎలా మేలు చేస్తుంది..? మీరు హెల్తీ బ్రేక్‌ఫాస్ట్ చేయాలనుకుంటే చాలా ఆప్షన్స్ ఉన్నాయి. కానీ తక్షణ శక్తితో పాటు పోషకాలు, ముఖ్యంగా ఎక్కువ ప్రోటీన్ కావాలంటే గుడ్లు, పనీర్ మంచి ఎంపికలు. ప్రోటీన్ అధికంగా ఉండే ఈ రెండు ఆహారాలు పోషకమైనవిగా ఉండటంతో పాటు కడుపు నిండిన అనుభూతిని ఇస్తాయి. ఇవి బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి.. కాబట్టి చాలా మంది వీటిని తినడానికి ఇష్టపడతారు. కాబట్టి ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి మరింత మంచిదో ఇప్పుడు చూద్దాం.

**ఉడికించిన గుడ్లు: ఎందుకంత స్పెషల్?**

గుడ్లను పూర్తి ప్రోటీన్ ఆహారం అంటారు. అంటే ఇందులో మన కండరాలు పెరగడానికి కావాల్సిన తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఉదయం కనీసం రెండు గుడ్లు తింటే మీ మెదడు చురుకుగా పనిచేస్తుంది. జీవక్రియ, శక్తి స్థాయిలు మెరుగవుతాయి. గుడ్లలోని కొవ్వులు కంటికి కూడా చాలా మంచివి. ఒక పెద్ద గుడ్డులో దాదాపు 6 గ్రాముల ప్రోటీన్ దొరుకుతుంది. ప్రత్యేకంగా గుడ్డులోని తెల్లసొన తక్కువ కేలరీలతో స్వచ్ఛమైన ప్రోటీన్‌ను అందిస్తుంది. గుడ్లను ఉడికించి, ఆమ్లెట్‌గా లేదా అల్పాహారంగా చాలా విధాలుగా తినవచ్చు.

**పనీర్ ఎందుకు బెటర్..?**

పనీర్ అనేది అత్యుత్తమ నాణ్యత గల ప్రోటీన్ యొక్క పవర్‌హౌస్. కండరాల పెరుగుదలకు, రోజంతా స్థిరమైన శక్తికి ఇది చాలా అవసరం. పనీర్ నెమ్మదిగా జీర్ణం అవుతుంది. అందుకే తిన్న తర్వాత చాలాసేపు ఆకలి వేయదు. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇది పాలతో తయారు చేస్తారు కాబట్టి పనీర్‌లో కాల్షియం, ఫాస్పరస్ అధికంగా ఉంటాయి. ఇవి మీ ఎముకలు, దంతాలను గట్టిగా ఉంచుతాయి. పనీర్ ఆరోగ్యకరమైన కొవ్వులను కలిగి ఉంటుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచకుండా స్థిరమైన శక్తిని ఇస్తుంది. అందుకే షుగర్ ఉన్నవారు ఉదయం తినడానికి ఇది సరైన ఆహారం.

**ఏది బెస్ట్..?**

గుడ్లు పనీర్ రెండూ దాదాపు ఒకే రకమైన ప్రోటీన్‌ను అందిస్తాయి. కాబట్టి ఒకదాని కంటే మరొకటి గొప్పదని చెప్పలేం. ఆరోగ్య నిపుణుల సలహా ఏంటంటే.. మీ ఆహారంలో అభిరుచి, పోషకాల వైవిధ్యాన్ని కొనసాగించడానికి.. ఒక రోజు ఉడికించిన గుడ్లు తింటే.. మరుసటి రోజు ఒక కప్పు పనీర్ తినండి. రెండింటి ప్రయోజనాలు పొందండి..

## స్వీట్ పొటాటో తింటే ఆరోగ్యానికి ఇన్ని లాభాలా..!

## మరీ.. షుగర్ ఉన్నవాళ్లు తినొచ్చా..?




చిలగడదుంప ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన బహుమతి. దీని తీపి రుచి, దాని పోషకాలు శరీరానికి అమృతం వంటిది అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు.. మీ శరీరాన్ని ఉక్కులా మార్చగల శక్తిని ప్రకృతి ఈ పండుకు ఇచ్చింది. చిలగడదుంప శీతాకాలపు పంట. ఇది అక్టోబర్ నుండి ఫిబ్రవరి–మార్చి వరకు విరివిగా లభిస్తుంది. ప్రజలు దీనిని తరచుగా చిరుతిండిగా, అల్పాహారంగా తీసుకుంటారు. అయితే, షుగర్ ఉన్నవారు చిలగడ దుంప తింటే ఏమౌతుందో తెలుసా.. ? చిలగడదుంప ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన బహుమతి. దీని తీపి రుచి, దాని పోషకాలు శరీరానికి అమృతం వంటిది అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు.. మీ శరీరాన్ని ఉక్కులా మార్చగల శక్తిని ప్రకృతి ఈ పండుకు ఇచ్చింది. చిలగడదుంప శీతాకాలపు పంట. ఇది అక్టోబర్ నుండి ఫిబ్రవరి–మార్చి వరకు విరివిగా లభిస్తుంది. ప్రజలు దీనిని తరచుగా చిరుతిండిగా, అల్పాహారంగా తీసుకుంటారు. చిలగడదుంప రుచిలో రుచికరమైనది మాత్రమే కాదు, పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీనిని తిన్న తర్వాత త్వరగా ఆకలిగా అనిపించదు. బరువును నియంత్రణలో ఉంచుతుంది. చిలగడదుంప నుండి గరిష్ట ప్రయోజనం పొందడానికి, దాని సరైన ఉపయోగం తెలుసుకోవడం కూడా ముఖ్యం. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం..కొంతమంది చిలగడదుంపలను ఉడకబెట్టడం లేదా కాల్చి తింటారు. ఈ పండును పిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ తినవచ్చు. ఈ మృదువైన దుంప తినడానికి సులభం. విటమిన్ ఏ పుష్కలంగా లభించే ఈ చిలగడదుంపల్లో విటమిన్ 6, మెగ్నీషియం, విటమిన్ సీతోపాటు, అధిక ఫైబర్, తక్కువ కొవ్వు , కేలరీలతో నిండి ఉంటుంది.

## వంటగదిలోని నూనె మరకలు, జిడ్డు పాత్రలను

## ఈ టిప్స్ తో క్షణాల్లో శుభ్రం చేసుకోండి..

## అద్దంలా మెరిసిపోతాయి



దీపావళి పండగ వచ్చేస్తోంది. దీపావళికి ఇంటి శుభ్రం చేయాలంటే ఒక పెద్ద యుద్ధమే చేయాలని భావిస్తారు. ముఖ్యంగా వంటగదిని శుభ్రం చేయడానికి చాలా సమయం పడుతుంది. ఎందుకంటే గోడల నుంచి వంట ఇంట్లో ఉండే పాత్రలు కూడా జిడ్డుగా ఉంటాయి. కనుక వీటిని శుభ్రం చేయడం చాలా కష్టం. ఈ నేపథ్యంలో ఈ పనిని సులభతరం చేసే కొన్ని పద్ధతుల గురించి తెలుసుకుందాం.. ఈ చిట్కాలను అనుసరించడం ద్వారా నూనె జిడ్డు,మరకలను సులభంగా తొలగించవచ్చు. అలంకరణ నుంచి షాపింగ్, ఇంటిని శుభ్రపరచడం వరకూ దీపావళి పండగకు సన్నాహాలు కొన్ని రోజుల ముందు నుంచి మొదలు పెడతారు. ఎందుకంటే దీపావళి పండగకు ఇంటి మూల మూల శుభ్రం చేసుకోవాలని భావిస్తారు. అందుకనే దీపావళికి ముందు ఇంటిలో పాత వస్తువులన్నింటినీ తొలగిస్తారు. ఇంటి మూల మూలను శుభ్రం చేస్తారు. కిటికీలు, తలుపులు, పూజ గదిని, వంట గదిని శుభ్రం చేయడం చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. అయితే వంటగదిని శుభ్రం చేయడం అంటే ఒక యుద్ధమే చేయాలి. ఎందుకంటే వంట గది గోడలు, జిగురుతో ఉంటాయి. ఇంక వంట గదిలో ఉండే పాత్రలు, సీసాలు కూడా జిడ్డుగా.. నూనె మరకలతో శుభ్రం చేయడం ఒక సవాలుగా ఉంటుంది. అయితే కొన్ని చిట్కాలతో ఈ పనులను త్వరగా పూర్తి చేయవచ్చు.

**బేకింగ్ సోడా:** వంట గదిలోని గోడలపై జిడ్డు మరకలు ఉంటే.. వాటిని ఎక్కువసేపు రుద్దడానికి బదులుగా, బేకింగ్ సోడా, నిమ్మరసం వేసి పేస్ట్‌గా తయారు చేసి అప్లై చేయండి. కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచి శుభ్రం చేసుకోండి. ప్రత్యామ్నాయంగా.. డిష్ వాషింగ్ లిక్విడ్‌ను గోరువెచ్చని నీటితో కలిపి గోడలను శుభ్రం చేయవచ్చు.

**వెనిగర్:** జిడ్డుతో ఉండే వంటగది గోడలను శుభ్రం చేయడానికి వెనిగర్ నీటి మిశ్రమాన్ని సిద్ధం చేయండి. దీనిని స్ప్రే బాటిల్‌లో పోసి గోడలకు అప్లై చేయండి. కనీసం 20 నిమిషాలు ఇలాగే ఉంచి తర్వాత గోడలను స్క్రబ్బర్‌తో తుడవండి.

# కవన బైరాగి.. గోరటి వెంకన్న



అంబేద్కర్ వర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న సందర్భంగా

తెలుగునాట ఎందరో వాగ్గేయకారులున్నారు. మధ్యయుగాల నుంచి జీవన్ముక్తిని అన్వేషిస్తూ పాటలు పాడిన భక్త కవులున్నారు. ఒక్కొక్కరిది ఒక్కో శైలి, ఒక్కో చారిత్రక సందర్భం. ఆధునిక యుగంలో ప్రజల కోసం కైగట్టి పాడిన వారెందరో ప్రపంచ ప్రసిద్ధి చెందారు. అమెరికన్ ప్రజా వాగ్గేయకారుడు బాబ్‌డిలాన్‌తో పోల్చతగ్గ ఏకైక ప్రజా వాగ్గేయకారుడు గోరటి వెంకన్న. ప్రజల కష్టాల్ని, ఆనందాల్ని, హింసల్ని, దుఃఖాన్ని, కన్నీటిని, పీడల్ని కళ్లకు కట్టినట్టు అద్భుతంగా పట్టుకొని సమాజం ముందుంచుతారు. వివక్షను, అన్యాయాల్ని, ఆధిపత్యాన్ని, అణచివేతను, ధైర్యంగా గొంతెత్తి పాడి ప్రజల తరపున ఒక పొలికేకగా, ఆర్తగీతిగా మారిపోతాడు. గోరటి వెంకన్న పాట వినని తెలుగువాడు, పాటలు లేని వేదికలు లేవంటే అతిశయోక్తి కాదు. గోరటి వెంకన్న పాట వింటే%% బతుకు మీద ఒక ఆశ జనిస్తుంది. మృత్యువుకు చేరువలో ఉన్న ఒక వృద్ధుడిలో జీవితేచ్ఛను రగిలిస్తుంది. ఒక రైతు హృదయం తూనీగలా ఉప్పొంగుతుంది. ఒక సగటు మనిషికి పాట ఒక ఆయుధంలా మారుతుంది. బాధాసర్పదష్టులకు గుండెనిబ్బరాన్ని ఇస్తుంది. సత్యాన్వేషకులకు ఒక కొత్త దారి కనబడుతుంది. పల్లెలు సంబురం చేసుకుంటాయి. పక్షులు వేలకు వేలు ఆకాశంలో ఎగిరినట్టు అతని పాట చిత్రభ్రమలకు గురిచేస్తుంది. జీవితాన్ని మరింత మధురఫలంగా మారుస్తుంది. గోరటి వెంకన్న పాట వింటే దుఃఖనదులు పొంగుకొస్తాయి. గల్లి చిన్నదెట్లయిందోనన్న ప్రశ్న మొదలవుతుంది. ప్రశ్నలు పుంఖానుపుంఖాలుగా పుట్టుకొచ్చి వ్యవస్థను కుళ్లబొడుస్తాయి. పల్లెలు ఎందుకు కన్నీరు పెడుతున్నాయి? సమస్త వృత్తుల జీవన సౌందర్యం, పనిముట్లు ఎట్లా ఆగమైపోయినాయో! పాట తేటతెల్లంజేసి నిద్రాణంగా ఉన్న మెదళ్లను తట్టిలేపుతుంది. గ్లోబలైజేషన్ ఆక్టోపస్‌లా విస్తరించినాక పల్లెలు, పల్లెల జీవనం విధ్వంసానికి గురయ్యాయి. గోరటి వెంకన్న ఈ ధ్వంస రచనను చూసి దుఃఖించి, వేదనకు గురై 'పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల' అంటూ అద్భుతంగా రాసి ప్రజలను ఆలోచింపజేసి పాలకులకు సవాలు విసిరిండు.

వెంకన్న పాటలు ఎరిక్ క్లాప్టన్‌ను, ట్రేసీచాప్‌మన్‌ను, బాబ్ డిలాన్‌ను గుర్తుకుతెచ్చి పాలమూరు నేల నుంచి విశ్వగీతాన్ని విన్పిస్తున్నట్లుంటుంది. పాలమూరు దుఃఖాన్ని ప్రపంచ దుఃఖంగా మార్చి ప్రపంచంలో వేదన, దుఃఖం ఒక్కటేనంటూ విశ్వగీతికలు అల్లుతాడు. వీరి పాటలు వింటూ మనల్ని మనం మరిచిపోతాం, మనలో పాట అంతరాంతరాల్లో ప్రవహిస్తుంది. పాట సిరలు ధమనుల్లోకి చొరబడి నిన్ను ద్రవీభూతుణ్ని చేస్తుంది. జ్వరపీడితుణ్ని చేస్తుంది. మనలో ఇంకిపోయిన మనిషి జాడను పట్టుకొస్తుంది. మన జీవన లాలసను సున్నితంగా మీటుతుంది. వెంకన్న పాట నిస్సారమైన బతుకులకు ఆశను చిగుర్చి సారవంతం చేస్తుంది!

గోరటి వెంకన్న పాటలు వింటే సంచారులు, బైరాగులు, సిద్ధులు, నాథ్‌లు, జంగమ దేవరలు, అచల సాంప్రదాయులు, బౌద్ధ సాధకులు, శ్రమణులు, భక్తకవులు అందరూ స్మరణకొస్తారు. కబీరు, బుద్ధుడు, పోతులూరి వీరబ్రహ్మం, దున్న ఇద్దాసు లాంటి వైతాళికులు కళ్లముందు కదలాడుతారు. వారి వారసత్వమంతా పుణికిపుచ్చుకుని పాటను అపురూప దృశ్యకావ్యంగా, ఒక గొప్ప ప్రదర్శనగా, సాంప్రదాయ జీవన లక్షణంగా చూపి మనల్ని కరిగిస్తాడు, కలవరపెడతాడు, ముగ్ధుల్ని చేస్తాడు, మురిపిస్తాడు. జీవితంలోని అనేక పార్శ్వాల్ని తట్టుకుంటూపోతాడు. అగోరటి వెంకన్న పాటల జడివానలో తడిసిముగ్ధులైనవారు కోట్లల్లో. ఏ ప్రాంతం వారైనా వెంకన్న పాటని హత్తుకుంటారు. వెంకన్న పాటల నదిలో దూకి ఈదులాడుతారు. 'నిర్వికారి యొక్క చిరునవ్వు వెన్నెల' 'సెరువు ఊరి సెంద్రవంక' లాంటి ప్రాకృతిక సౌందర్యంలో పడి కొట్టుకుపోతాం. 'గాలి పెదవుల తాకి వెదురు గానాలు– నీలిమబ్బుల జూసి నెమలి నాట్యాలు వద్ది మద్దెల మీద వల్లంకి తాళాలు– ఆటపాటల దరువు కదలి తొలి గురువు' 'వల్లంకి తాళం' కవితలో అడవిలో రుతు సంచారం, ప్రకృతి విన్యాసాలు, ఆటలు, పాటలు స్థావర జంగమమంతా శివుని విబూదిలా కనిపించే చిత్రాలను అడవిలో చూపుతాడు, అడవే తొలిగురువు అని చాటింపు వేస్తాడు. గోరటి వెంకన్నలా పల్లెల్ని, పల్లెల సోయగాల్ని, వాటిలో జీవన తాత్వికతను పట్టుకున్న కవిని మనం చూడగలమా! నల్లతుమ్మలు, ఇసుక తెన్నెలు, గువ్వగూడులు, కానుగ నీడలు, మోదుగు మొగ్గలు, పానాదులు, చెరువులు, చెలుకలు, గునుగుపూలు, నీడలు, మొండిగోడలు, పరుపు బండలు, పైరగాలులు, తీతువు పిట్టలు, తిప్పతీగలు ఈ కవి హృదయంలో చొరబడి పరమాద్భుత కవితా వస్తువులుగా వెలిగిపోతాయి. ఏ ఇతివృత్తాన్ని తీసుకున్నా లోతుగా అన్వేషించుకుంటూ, అద్భుత పదచిత్రాలు అల్లుకుంటూ పోతాడు. మంత్రముగ్ధులు కావడం, నిశ్చేష్టులుగా మారిపోవడం ప్రేక్షకుల వంతవుతుంది. వీరి సత్యాన్వేషణకు, కొనగోటిపై కవితలను అల్లే నైపుణ్యానికి అబ్బురమనిపిస్తుంది.

వెన్నెల మీద ఎన్ని పాటలు రాలేదు, ఎందరు కవులు యుగళగీతాలు రాయలేదు. కానీ, గోరటి వెంకన్న చూసిన తీరు తెలుగు సాహిత్యంలోనే కాదు, ప్రపంచ సాహిత్యంలోనూ మరెవ్వరూ చూడలేదు. 'ఏటి తెప్పల నీదె పడవల పయనించు బంతి సుక్కల తోడి వెంటబడి కేళించు– నీలంపు మెత్తని నింగి తివాసిపై పసుపు లేత రంగు పరద ముసుగేసుకుని'– అంటూ వెన్నెలను అనేక పదచిత్రాలతో వర్ణిస్తుంటే ప్రబంధ కవులకే ఈర్ష్య కలుగకమానదు. ఏ కవియైనా సరే వర్ణనల సోయగాలకు పరమానందభరితుడు కాక తప్పదు. అంతటితో ఆగక 'రబయించి శయనించు వెన్నెల– రేయి మలిజాములో నవ్వు వెన్నెల' అంటాడు. 'పశువుకొక చింత, కసాయికొక చింత– ధర్మునకొక చింత, కర్మునకొక చింత నాకు నా చింత తనకు తన చింత' అని అంటుంది అక్క మహాదేవి. అట్లాగే అక్క మహాదేవి బసవేశ్వరుడి అనుభవమంటపంలో చేరి చెన్నమల్లికార్జుణ్ని వలచి చెప్పిన వచనాలను గుర్తుకుతెస్తాడు వెంకన్న. అచల సాంప్రదాయ భక్తకవులను, పాల్కుర్కి సోమనాథుని స్ఫురణకు తెస్తాడు. అవధూత కాశన్న, అచలముని జేజయ్య, హరయోగి చెన్నదాసు, చెంచు మల్లయ్య ఆధ్యాత్మిక గుబాళింపు తన పాటల్లో ప్రవహింపజేస్తాడు. 'వల్లంకి తాళం' కవితా సంకలనానికి 2021లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ఆలసెంద్రవంక, ఏకునాదంమోత, పూసినపున్నమి, రేల పాటలు వీరి ఇతర రచనలు. ఇవే గాక తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ సారథి స్ఫూర్తిని రగిలించే ఎన్నో పాటలు రాశారు. తెలంగాణ వచ్చాక జలవనరులు, అభివృద్ధి ఫలాలు, తెలంగాణ అస్తిత్వం వల్ల ప్రజల భావోద్వేగాలపై 'రాములోరి సీతమ్మో సీతమ్మోరి రామయ్యో' అంటూ అద్భుత గేయం రాశారు. రాష్ట్ర రాజధానిలో బాబా సాహెబ్ అంబేద్కర్ 152 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసినప్పుడు 'బోధి నీడలో కొలువయిన ఓ ముని– వీధివీధిలో నీ వెలుగే ఆమని' అంటూ అద్భుతమైన పాట రాసి వారి వ్యక్తిత్వాన్ని, దార్శనికతను పాటలో స్ఫురింపజేశారు. ఈ పాటలు వినకపోతే జీవితంలోని ఒక అద్భుతమైన రాగరంజితమైన పార్శ్వం కోల్పోయే వారమని అనుకునేవారు లక్షల్లో ఉంటారు.

పాట ఎంకన్న హృదయంలో, ఇతరుల హృదయాల్లో గుడి కట్టుకుంటుంది. వీరు సామాజిక తాత్విక, ప్రాకృతిక పాటలే గాక సినీగేయ రచయితగానూ ఎన్నో సినిమాలకు పాటలు రాశారు. కుబుసం (పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల) మొదలుకొని శ్రీరాములయ్య, వేగుచుక్కలు, బతుకమ్మ, బందూక్, మల్లేశం, దొరసాని, షరతులు వర్తిస్తాయి, శీష్‌మహల్, అన్నదాత సుఖీభవ, మేమ్ ఫేమస్, ఎన్‌కౌంటర్, ఈసారైనా, నగరం నిద్రపోతున్న వేళ తదితర సినిమాలకు రచయితగా, నటుడిగా తన కళావైదుష్యాన్ని అందించారు. గోరటి వెంకన్నలో పాట ప్రాణవాయులీనమై తుంది కానీ, కవిత్వంలో కూడా ఎవరు చిత్రిక పట్ట లేని ఇమాజినేషన్స్, నుడికారాలు, భావుకత్వం ఆయన పండిస్తారు. 'నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు– నా యిచ్ఛయే గాక నాకేటి వెరపు?.. మాయమయ్యెదను నా మధురగానమున' అని దేవులపల్లి కృష్ణశాస్త్రి రాసినట్టు%% గుర్రం జాషువా పద్య వైదుష్యాన్ని అమితంగా ఇష్టపడే గోరటి వెంకన్న కవిత్వం నిండా ఆకలి మంటలు, అన్నార్థుల దుఃఖాలు, పల్లె విరాట్ చిత్రికలు వినీల నిర్మల కళిందసుతా నవనాట్య సంపదల్ గుభాళిస్తాయి. గుర్రం జాషువా గారన్నట్టు విశ్వనరుడు తెలు గునేల మీద జోల పట్టుకుని తిరిగే కవన బైరాగి గోరటి వెంకన్న.

# గాజాపై ట్రంప్ ప్లాన్‌ను స్వాగతిస్తూ మోదీ ట్వీట్..

# ప్రధాని పోస్టును రీపోస్టు చేసిన అమెరికా అధ్యక్షుడు



ఇజ్రాయెల్– హమాస్‌ల (Israel-Hamas) మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు కీలక ముందడుగు పడిన విషయం తెలిసిందే. గాజాలో యుద్ధం (Gaza Plan) ముగింపుకు ట్రంప్ (Donald Trump) సూచించిన 20 సూత్రాల శాంతి ఫార్ములాకు ఇజ్రాయెల్ అంగీకరించింది. గాజాపై ట్రంప్ ప్రణాళికను భారత్ (India) కూడా స్వాగతించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (PM Modi) ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా రీపోస్ట్ చేయడం ఆసక్తికరంగా మారింది. గాజాలో యుద్ధం ముగించేందుకు ట్రంప్ చేసిన ప్రణాళికను స్వాగతిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (%పీవీ వీశీఎ%) మంగళవారం తెలిపారు. ట్రంప్ ప్రణాళిక పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతికి మార్గమని పేర్కొన్నారు. యుద్ధం ముగించి శాంతిని నెలకొల్పే ఈ ప్రయత్నానికి అందరూ మద్దతు ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆ పోస్టుకు ఎలాంటి వ్యాఖ్యలూ చేయకుండానే ట్రంప్ రీపోస్టు చేశారు. టారిఫ్‌ల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల వేళ మోదీ పోస్టును ట్రంప్ రీపోస్టు చేయడం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సోమవారం రాత్రి వాషింగ్టన్ డీసీలో చర్చలు జరిపిన అనంతరం గాజాలో కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అంగీకరించారు. చర్చల అనంతరం ఇద్దరు నేతలు సంయుక్త విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలస్తీనాలో దీర్ఘకాలంగా సాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే లక్ష్యంతో రూపొందించిన 20 సూత్రాల ప్రణాళికను వారు విడుదల చేశారు. కాల్పుల విరమణ విధివిధానాలను స్థూలంగా వివరించిన ట్రంప్ గాజాలో యుద్ధాన్ని నిలిపివేసేందుకు, బందీల విడుదలకు, తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు దీన్ని రూపొందించినట్లు చెప్పారు. ఎఅంతేకాదు ఈ ప్రతిపాదనలకు హమాస్ అంగీకరించని పక్షంలో ఆ గ్రూపును పూర్తిగా నిర్మూలించేందుకు ఇజ్రాయెల్‌కు అమెరికా సంపూర్ణ సహకారం ఉంటుందని ట్రంప్ ప్రకటించారు. గాజాలో శాంతి స్థాపనే ఈ ప్రణాళిక లక్ష్యమని నెతన్యాహు తెలిపారు. హమాస్ తన ఆయుధాలను పూర్తిగా వదిలిపెట్టాలని, గాజాలో శాంతియుత ప్రభుత్వం ఏర్పడాలని ఆయన చెప్పారు. అయితే ఈ ప్రతిపాదనను హమాస్ తిరస్కరించింది. తమకు ఇంకా ముసాయిదా అందలేదని తెలిపిన హమాస్ ఆయుధాలు విడిచిపెట్టే ప్రసక్తి లేదని స్పష్టం చేసింది. ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళికలో కాల్పుల విరమణ, బందీలను 72 గంటల్లో హమాస్ విడుదల చేయడం, హమాస్ నిరాయుధీకరణ, గాజా నుంచి ఇజ్రాయెల్ బలగాలు దశలవారీగా ఉపసంహరణ, ట్రంప్ సారథ్యంలో గాజాలో ఆపద్ధర్మ ప్రభుత్వం వంటివి ఉన్నాయి. తన 20 సూత్రాల శాంతి ప్రతిపాదనపై స్పందించేందుకు హమాస్‌కు మూడు, నాలుగు రోజుల వ్యవధి మాత్రమే ఉందని ట్రంప్ తెలిపారు. మిగిలిన అన్ని పక్షాలు ఒప్పందంపై సంతకాలు చేశాయని, హమాస్ సంతకం చేయకపోతే దాని కథ విషాదాంతం అవుతుందని హెచ్చరించారు.

# పండగవేళ అందంగా కనిపించాలంటే..

# టమాటాతో ఇలా స్క్రబ్ చేసి చూడండి..మెరిసిపోతారంతే..!



టమాటాలోని లైకోపీన్ ఇది మన చర్మానికి మంచి పోషణ అందిస్తుంది. టమాటాతో స్క్రబ్ తయారు చేసుకోవడం వల్ల మెరిసే మచ్చలేని అందం మీ సొంతం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. టమాటలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, సహజ ఆమ్లాలు మీ చర్మాన్ని కాపాడుతాయి. ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ కంటే టమాటాలతో తయారు చేసిన ప్రత్యేక ఫేస్ ప్యాక్, స్క్రబ్‌లు బాగా ఉపయోగపడతాయి. టమాటా.. కేవలం కూరగాయ మాత్రమే కాదు..ఆరోగ్యంతో పాటు అందాన్ని కూడా రెట్టింపు చేసే అద్భుత ఔషధం. చర్మ సౌందర్యాన్ని పెంచడంలో టమాటా దివ్యౌషధంగా పనిచేస్తుంది. టమాటాలోని లైకోపీన్ ఇది మన చర్మానికి మంచి పోషణ అందిస్తుంది. టమాటాతో స్క్రబ్ తయారు చేసుకోవడం వల్ల మెరిసే మచ్చలేని అందం మీ సొంతం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. టమాటలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, సహజ ఆమ్లాలు మీ చర్మాన్ని కాపాడుతాయి. ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ కంటే టమాటాలతో తయారు చేసిన ప్రత్యేక ఫేస్ ప్యాక్, స్క్రబ్‌లు బాగా ఉపయోగపడతాయి. టమాటా, అరటిపండుతో స్క్రబ్ చేసుకోవచ్చు. టమాటా, అరటిపండు రెండిటినీ గుజ్జులా మిక్స్ చేసి ముఖాన్ని బాగా స్క్రబ్ చేసుకోవాలి. దీనితో చర్మం మృదువుగా మారుతుంది. అరటిపండులో ఉన్న పొటాషియం, విటమిన్స్ చర్మానికి బాగా అందుతాయి. మరో విధానంలో టమాటా, తేనె కలిపి ముఖాన్ని స్క్రబ్ చేసుకోవచ్చు. ఇందులో కాస్త కోకో పౌడర్ కూడా కలపాలి. దీంతో మన చర్మంపై ఉంటే డెడ్ స్కిన్ సేల్స్ కూడా తొలగిపోయి ముఖానికి పునరుజ్జీవనం అందిస్తుంది. తేనే ముఖానికి నేచురల్‌గా గ్లాసీ స్కిన్ అందిస్తుంది. ఎమూత్రపిండాల్లో రాళ్లను కరిగించే శక్తివంతమైన పండు.. 60ఏళ్లు దాటినా ఇక టమాటాతో అద్భుతమైన ఫేస్‌ప్యాక్ కూడా తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం 1 టమోటా, 1 టీస్పూన్ తేనె, 1 చిటికెడు పసుపు, 1 టీస్పూన్ నిమ్మరసం తీసుకోవాలి. ఇందుకోసం ముందుగా తాజా టమోటాను బాగా కడిగి తొక్క తీసేసుకోవాలి. . ఇప్పుడు దాన్ని గుజ్జును వేరు చేసి మెత్తగా పేస్ట్‌లాగా చేసుకుని అందులో ఒక టీస్పూన్ తేనె, చిటికెడు పసుపు కలుపుకోవాలి. తేనె చర్మానికి తేమను, మెరుపును ఇస్తుంది, పసుపు సహజ యాంటీ బాక్టీరియల్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇక ఒకవేళ మీ చర్మం జిడ్డుగా ఉంటే నిమ్మరసం కూడా కలుపుకోండి. ఇలా తయారు చేసుకున్న మిశ్రమాన్ని నుదిటిపై, బుగ్గలపై బాగా అప్లై చేయండి. కళ్లలోకి వెళ్లకుండా జాగ్రత్త తీసుకోండి. ఇలా 20 నుంచి 30 నిమిషాలు ఉంచిన తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడుక్కోవాలి. తరచూ ఇలా చేయడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మానికి గులాబీ రంగు వస్తుంది. టమాటలో సహజ ఆమ్లాలు, విటమిన్ సి ఉంటాయి. ఇవి చర్మపు రంగును కాంతివంతం చేస్తాయి, మెరిసేలా చేస్తాయి. ఇది చర్మానికి గులాబీ రంగును ఇస్తాయి.

## పీపీఎఫ్ ఎం ఎన్‌పీఎస్ అధిక ఆదాయం రావాలంటే ఎందులో పెట్టుబడి పెట్టాలి..?



డబ్బులు పొదుపు చేసుకుని పెద్ద మొత్తంలో ఆదాయం పొందాలనుకునేవారికి కేంద్ర ప్రభుత్వం అనేక సేవింగ్స్ స్కీమ్‌ను అందుబాటులోకి తెచ్చింది. వీటిల్లో మీ డబ్బును పెట్టుబడి పెట్టడం వల్ల మంచి రిటర్న్స్‌తో పాటు కేంద్ర ఆధ్వర్యంలో నడిచే పథకాలు కావడంతో మీ సొమ్ముకు భద్రత కూడా ఉంటుంది.కేంద్ర ప్రభుత్వం అనేక పొదుపు పథకాలను నిర్వహిస్తోంది. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పోలిస్తే మీ స్కీముల్లో వడ్డీ అధికంగా ఉంటుంది. అలాగే ట్యాక్స్ బెనిఫిట్స్ కూడా చాలానే ఉంటాయి. దీంతో కేంద్ర ప్రభుత్వ పొదుపు పథకాల్లో చాలామంది తమ డబ్బులు పొదుపు చేసుకుంటారు. వీటిల్లో బాగా పాపులర్ అయిన స్కీమ్స్ ఏంటంటే.. పబ్లిక్ ప్రావిడెంట్(ప్రాఫీ), నేషనల్ పెన్షన్ సిస్టమ్(ఫీూ). వీటిల్లో ఏందులో పెట్టుబడి పెడితే మంచిదనే విషయం ఇప్పుడు తెలుసుకుందాం.

### ఎన్‌పీఎస్ వల్ల ప్రయోజనాలు

నేషనల్ పెన్షన్ సిస్టమ్(NPS) ఒక పదవీ విరమణ పింఛన్ పథకం. మీరు ఇప్పుడు డబ్బులు పెట్టుబడి పెడితే పదవీ విరమణ తర్వాత పెన్షన్ పొందుతారు. పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రత, స్థిరమైన నిధి కోరుకునునేవారికి ఇది మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. పదవీ విరమణ తర్వాత అధిక రాబడి కావాలనుకునేవారు ఇందులో పెట్టుబడి పెట్టవచ్చు. మీరు పొదుపు చేసే డబ్బులు చక్రవడ్డీ ప్రభావంతో మరింతగా పెరుగుతాయి. కేవలం పదవీ విరమణ తర్వాత మాత్రమే వీటిని మీరు తీసుకోవచ్చు. పెట్టుబడి పెట్టిన 10 సంవత్సరాల తర్వాత కొన్ని కారణాల వల్ల మాత్రమే పాక్షికంగా విత్ డ్రా చేసుకునేందుకు అనుమతి ఉంటుంది. అయితే ఎన్‌పీఎస్‌లో ట్యాక్స్ మినహాయింపులు చాలానే ఉన్నాయి. ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్ 1961లోని సెక్షన్ 80సీ కింద రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపులు పొందవచ్చు. ఇక సెక్షన్ 80సీసీడీ(1బీ) కింద అదనంగా మరో రూ.50 వేలు పన్ను మినహాయింపు ఉంటుంది. 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు ఇందులో పెట్టుబడి పెట్టవచ్చు. 60 ఏళ్లు వచ్చాక పెన్షన్ నిధిలో 60 శాతం ఒకేసారి తీసుకోవచ్చు.

### పీపీఎఫ్ అంటే ఏంటి..?

ఇక పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ చాలా పాపులర్ అయిన పథకం. ఈ స్కీమ్‌లో కూడా చక్రవడ్డీ ద్వారా పెట్టుబడిపై హామీతో కూడిన రాబడి పొందవచ్చు. పీపీఎఫ్ వడ్డీ రేటు ప్రస్తుతం 7.1 శాతం ఉంది. రిస్క్ లేని పెట్టుబడి కోరుకునేవారికి ఇది మంచి పథకం. అయితే దీనికి 15 సంవత్సరాల లాక్ ఇన్ పీరియడ్ ఉంటుంది. దీంతో మధ్యలో తీసుకోవడానికి కదరదు. కానీ రుణ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. దీర్ఘకాలంలో అధిక రాబడి, రిస్క్ లేని సొమ్ము కావాలనుకునేవారికి ఇది మంచి పథకం. అలాగే మీరు దీని ద్వారా సంపాదించిన వడ్డీపై ఎలాంటి ట్యాక్స్ ఉండదు. ఇక సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనాలు ఉన్నాయి. ఏడాదికి రూ.500 నుంచి రూ.1.5 లక్షల వరకు ఎంత అయినా పెట్టుబడి పెట్టుకోవచ్చు. మూడు సంవత్సరాల తర్వాత రుణం తీసుకోవచ్చు. ఇక ఐదేళ్ల తర్వాత పాక్షికంగా విత్ డ్రా చేసుకోవచ్చు.

## ఏసీ ఇన్‌స్టాల్ చేస్తున్నారా? ఈ చిన్న తప్పు చేశారంటే భారీ ప్రమాదంలో పడే ఛాన్స్..!




వేసవి కాలంలో ఏసీ కొనుగోలు చేయడం ఒక ఎత్తు అయితే, దానిని సరిగ్గా ఇన్‌స్టాల్ చేయించడం మరో ఎత్తు. చాలా మంది తక్కువ ధరలో దొరికే టెక్నీషియన్లతో ఏసీ అమర్పిస్తుంటారు. అయితే, స్ప్లిట్ ఏసీ ఇన్‌స్టాలేషన్ సమయంలో పైపుల అమరికలో చేసే చిన్న పొరపాట్లు మీ ఏసీ పనితీరును దెబ్బతీస్తాయి. పైపుల విషయంలో జరిగే ముఖ్యమైన పొరపాట్లు ఏంటో తప్పనిసరిగా తెలుసుకోండి. స్ప్లిట్ ఏసీ (Split AC) ఇన్‌స్టాలేషన్ సమయంలో చేసే చిన్న పొరపాట్లు భవిష్యత్తులో పెద్ద ఖర్చులకు, ఏసీ పాడవడానికి దారితీస్తాయని సాంకేతిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏసీ అమర్చేటప్పుడు పైపుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాధారణంగా జరిగే పొరపాట్ల గురించి తప్పక అవగాహన కలిగి ఉండాలని చెబుతున్నారు. ఏసీ ఇన్‌స్టాలేషన్‌లో తప్పనిసరిగా పాటించాల్సిన నియమాలు, సరైన పద్ధతి ఏంటో ఇక్కడ చూద్దాం... బెండింగ్ సమస్య: ఇండోర్ యూనిట్ నుండి అవుట్‌డోర్ యూనిట్‌కు వెళ్లే కాపర్ పైపులను అమర్చేటప్పుడు వాటిని షార్ప్ కార్నర్లలో విపరీతంగా వంచుతుంటారు. ఇలా చేయడం వల్ల పైపుల లోపల ఉండే ఫ్రియాన్ గ్యాస్ ప్రవాహానికి ఆటంకం కలుగుతుంది. ఇది కంప్రెసర్ పైన అదనపు భారాన్ని పెంచి, ఏసీ కూలింగ్‌ను తగ్గిస్తుంది డ్రెయిన్ పైపు వాలు (Slope): ఏసీ నుండి వెలువడే నీరు బయటకు వెళ్లడానికి డ్రెయిన్ పైపును ఉపయోగిస్తారు. ఈ పైపుకు సరైన వాలు లేకపోతే నీరు వెనక్కి వచ్చి ఇండోర్ యూనిట్ నుండి గదిలో కారుతుంది. దీనివల్ల గోడలు పాడవడమే కాకుండా ఏసీ బోర్డులో షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉంది. ఇన్సులేషన్ లోపాలు: కాపర్ పైపులకు చుట్టే ఫోమ్ ఇన్సులేషన్ సరిగ్గా లేకపోతే, పైపుల మధ్య వేడి చేరి కూలింగ్ సామర్థ్యం తగ్గుతుంది. గాలి చొరబడకుండా పైపులను పూర్తిగా కవర్ చేయడం ముఖ్యం. అవుట్‌డోర్ యూనిట్ దూరం: ఇండోర్, అవుట్‌డోర్ యూనిట్ల మధ్య దూరం వీలైనంత తక్కువగా ఉండాలి. పైపు పొడవు పెరిగే కొద్దీ కంప్రెసర్ ఎక్కువ శక్తిని వినియోగించుకుంటుంది. దీనివల్ల కరెంట్ బిల్లు పెరుగుతుంది. ఏసీ ఇన్‌స్టాలేషన్ సమయంలో ఎల్లప్పుడూ నిపుణులైన టెక్నీషియన్లను సంప్రదించాలి. పైపుల జాయింట్ల వద్ద లీకేజీలు లేకుండా చూసుకోవడం, గ్యాస్ ప్రెజర్ చెక్ చేయడం ద్వారా ఏసీ ఎక్కువ కాలం మన్నుతుంది. ఈ చిన్న జాగ్రత్తలు మీ జేబుకు చిల్లు పడకుండా కాపాడతాయి.

## క్రెడిట్ కార్డులు వాడేవారికి భారీ గుడ్ న్యూస్ గడువు తేదీ ముగిసినా జరిమానాలు ఉండవ్ ఆర్బీఐ డెసిషన్




మీరు క్రెడిట్ కార్డులు వాడుతున్నారా..? బిల్లు చెల్లించడంలో ఆలస్యం చేస్తున్నారా..? బిల్లు సమయంలోపు కట్టకపోతే మీకు భారీగా జరిమానాలు విధిస్తున్నారా..? అయితే ఇక నుంచి ఆ టెన్షన్ అక్కర్లేదు. మూడు రోజుల పాటు మీకు గ్రేస్ పీరియడ్ ఇవ్వనున్నారు. ఈ మేరకు ఆర్బీఐ కొత్త రూల్స్ తీసుకొచ్చింది. క్రెడిట్ కార్డులు వాడేవారికి భారీ గుడ్ న్యూస్. క్రెడిట్ బిల్లులకు ఆర్బీఐ మూడు రోజుల గ్రేస్ పీరియడ్ నిబంధన విధించింది. దీంతో మీ క్రెడిట్ కార్డు బిల్లు గడువు తేదీ ముగిసినా మూడు రోజుల వరకు మీకు టైమ్ ఉంటుంది. ఈ మూడు రోజుల వరకు ఎలాంటి అదనపు ఛార్జీలు, ఆలస్యపు రుసుంలు విధించరు. ఈ మేరకు ఆర్బీఐ కొత్త నిబంధనలను బ్యాంకులు, క్రెడిట్ కార్డులు జారీ చేసే ఆర్థిక సంస్థలకు విధించింది. ఆర్బీఐ సవరణ ఆదేశాలు-2026 ద్వారా ఈ నిబంధనలను అమలు చేయనుంది. క్రెడిట్ బిల్లు గడువు తేదీ ముగిశాక కార్డుదారుడికి వెంటనే ఆలస్య రుసుంలు విధించడానికి వీల్లేదు. మూడు రోజుల సమయం ఇవ్వాలి. ఆ తర్వాత ఛార్జీలు విధించవచ్చు.

### మూడు రోజుల గ్రేస్ పీరియడ్

క్రెడిట్ కార్డు బిల్లు డ్యూ డేట్ ముగిశాక మూడు రోజుల వరకు గ్రేస్ పీరియడ్ ఉంటుంది. ఆ తర్వాత కూడా చెల్లించకపోతే గడువు దాటినట్లు ఆర్థిక సంస్థలు పరిగణించాలి. మూడు రోజుల తర్వాతనే లేట్ ఫీజులు, ఇతర జరిమానాలు విధించాలి. కార్డ్ జారీదారుల రిపోర్టింగ్, ఛార్జీలలో స్థిరత్వాన్ని తీసుకొచ్చేందుకు ఇది సహాయపడుతుంది. వచ్చే ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ రూల్స్ అమల్లోకి రానున్నాయి. వినియోగదారుల ఛార్జీలను లెక్కించడం, కార్డు జారీదారుల జాప్యాలను నివేదించడంలో ప్రమాణీకరించడమే లక్ష్యంగా ఈ కొత్త నియమాలు తీసుకొచ్చారు. ఇక లేట్ ఫీజులు లెక్కించే విధానాన్ని కూడా ఆర్బీఐ కఠినతరం చేసింది. గడువు తేదీ ముగిశాక చెల్లించని బకాయి మొత్తంపై మాత్రమే ఛార్జీలు విధించాల్సి ఉంటుంది. నెలవారీ స్టేట్‌మెంట్ మొత్తం బకాయిపై విధించకూడదు.

### ఆర్బీఐ కీలక ఆదేశాలు

చెల్లించని బ్యాలెన్స్‌కు మాత్రమే కార్డుదారులకు లేట్ ఫీజులు విధించాలి. ఇప్పటివరకు బ్యాంకులతో పాటు క్రెడిట్ కార్డులను జారీ చేసే ఆర్థిక సంస్థలు గడువు తేదీ ముగిసిన తర్వాతి రోజు నుంచే ఛార్జీలను విధిస్తున్నాయి. దీని వల్ల కస్టమర్లపై భారం పడుతోంది. సిబిల్ స్కోర్ తగ్గడంతో పాటు కస్టమర్లపై ఆలస్యపు రుసుంల వల్ల అదనపు భారం పడుతుంది. ఇప్పుడు వీటిపై ఆర్బీఐ కస్టమర్లకు ఊరట కలిగించింది. మూడు రోజుల గ్రేస్ పీరియడ్ నిబంధన వల్ల ఆలస్యంగా చెల్లించినా లేట్ ఫీజులు అనేవి ఉండవు. క్రెడిట్ కార్డు బిల్లు టైమ్‌కు చెల్లించకపోతే బ్యాంకులు పెద్ద మొత్తంలో జరిమానాలు విధిస్తున్నాయి. దీని వల్ల కస్టమర్లు నష్టపోతున్నారు. ఈ కొత్త రూల్స్‌తో కస్టమర్లకు ఊరట కలగనుంది.

## ట్రైన్ టికెట్‌పై ఎ1,హా1 అనే కోడ్‌లు ఉన్నాయా..? వీటి వెనుక ఉన్న అసలు అర్థం ఏంటంటే..?



ప్రతీఒక్కరూ ఒక్కసారైనా ట్రైన్‌లో ప్రయాణించి ఉంటారు. ట్రైన్ జర్నీ చేసేందుకు చాలామంది ఇష్టపడతారు. అయితే రైళ్లల్లో ప్రయాణించే సమయంలో టికెట్ నుంచి కోచ్‌లపై ఉండే నెంబర్ల వరకు చాలా విషయాల్లు మీకు ప్రత్యేకంగా కనిపిస్తాయి. వీటికి అర్థం తెలియక చాలామంది పట్టించుకోడం మానేస్తారు. దేశంలో తరచూ లక్షలాది మంది రైళ్లల్లో ప్రయాణిస్తున్నారు. దేశ నలుమూలలకు రైల్వే కనెక్టివిటీ వ్యాపించి ఉంది. ప్రపంచంలోనే అతి పెద్ద రైల్వే నెట్‌వర్క్ భారతదేశం కలిగి ఉంది. ఇప్పుడు వందే భారత్ లాంటి వేగంతో ప్రయాణించే, సౌకర్యంతో కూడుకున్న రైళ్లు కూడా అందుబాటులోకి వచ్చాయి. ట్రైన్లలో ప్రయాణించేటప్పుడు అనేక విషయాలు మనకు ప్రత్యేకంగా కనిపిస్తాయి. ట్రైన్‌పై ఉండే బోర్డుల నుంచి నెంబర్ల వరకు అనేక విషయాలు మనకు ఆసక్తిని కలిగిస్తాయి. అదే విధంగా ట్రైన్ టికెట్లపై  అని రాసి ఉంటాయి. దీని వెనుక అర్థం ఏంటనే విషయం చాలామందికి తెలియదు. అసలు వీటికి అర్థం ఏంటి.? ఇది దేనిని సూచిస్తాయి అనే విషయాలు ఇప్పుడు చూద్దాం.

### ఫస్ట్ క్లాస్ ఏసీ కోడ్‌లు ఇవే..

టికెట్లపై  అని ఉంటే అది ఏపీ ఫస్ట్ క్లాస్ అని అర్థం. దూరపు ప్రాంతాలకు వెళ్లే ట్రైన్లలో ఈ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. బోగీలపై ఎ1 అని ఉంటాయి. వీటిల్లో అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. విమానం ధరలకు సమానంగా ఈ కోచ్‌ల ఛార్జీ ఉంటుంది. ఇక టికెట్‌తో పాటు భోజనం కూడా అందిస్తారు. విశాలవంతమైన ప్రదేశం, రీడింగ్ లైట్లు, ఛార్జింగ్ పాయింట్లు, బెల్ సిస్టమ్, బెడ్ షీట్లు వంటి ఇందులో ఉంటాయి. ఇక ట్రైన్‌లో రెండు ఏసీ ఫస్ట్ క్లాస్ కోచ్‌లు ఉంటే ఎ1, ఎ2గా పిలుస్తారు. ఫస్ట్ క్లాస్ ఏసీ కోచుల్లో కూపే, క్యాబిన్ అనేవి ఉంటాయి. కూపే అంటే ఇద్దరు ప్రయాణికులకు ప్రత్యేకంగా కంపార్ట్‌మెంట్ ఉంటుంది. ఇక క్యాబిన్ అంటే నలుగురు ప్రయాణికులు ఉంటారు. చార్ట్ ప్రిపేర్ అయ్యే సమయంలో ఏది కేటాయించాలనేది అధికారులు నిర్ణయిస్తారు.

### స్లీపర్ కోచ్‌లపై..

అని మీ టికెట్, కోచ్‌లపై ఉంటే అది టూ టైర్ ఏసీ కోచ్‌లని అర్థం. ఇందులో కేవలం కర్టెన్లు మాత్రమే ఉంటాయి. ప్రతీ సెక్షన్‌లో 6 బెర్త్‌ల వరకు ఉంటాయి. ఇక  అని ఉంటే అవి ఏసీ త్రీ టైర్ కోచ్‌లని అర్థం. ప్రతీ సెక్షన్‌లో ఎనిమిది బెర్త్‌లు అనేవి ఉంటాయి. ఇక అని ఉంటే అవి సాధారణ స్లీపర్ కోచ్‌లని అర్థం. ఇవి నాన్ ఏసీ కోచ్‌లు. ఇక జజ అంటే ఏసీ చైర్ కార్ అని అర్థం. అంటే వీటిల్లో ఏసీ సౌకర్యం ఉంటుంది. అయితే కూర్చొని ప్రయాణించాల్సి ఉంటుంది. శతాబ్ది రైళ్లల్లో ఈ కోచ్‌లు ఉంటాయి.

## మే 1 నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయా..?







దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మే 1 నుంచి పెరగనున్నాయా..? అంటే కేంద్రం నో అనే చెబుతోంది. ప్రస్తుతానికి ధరలను పెంచే ఆలోచన లేదని స్పష్టం చేసింది. కానీ హర్మూజ్ జలసంధి వద్ద సరుకు రవాణా నిలిచిపోయింది. అంతేకాకుండా ముడి చమురు ధరలు కూడా పెరిగాయి.

దేశంలో పెట్రోల్ కొరత ఏర్పడనుందనే వార్తల క్రమంలో బంక్‌లు వద్ద వాహనదారులు కిలోమీటర్ల మేర క్యూ కడుతున్నారు. దీంతో బంక్‌ల వద్ద రద్దీ పెరగ్గా.. ముందుగానే పెట్రోల్, డీజిల్ నింపుకునేందుకు వాహనదారులు బారులు తీస్తున్నారు. దీంతో కొన్ని అవుట్‌లెట్ల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనదారుల్లో ఆందోళన నెలకొంది. ఈ కారణంతో మే 1 నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయనే ప్రచారం నడుస్తోంది.

**1 / 5**

హర్మూజ్ జలసంధి వద్ద అనిశ్చితి, అస్థిర పరిస్థితుల క్రమంలో మే 1 నుంచి ఇంధన ధరలు పెరుగుతాయనే చర్చ తెరపైకి వచ్చింది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు కూడా ముగియడంతో వచ్చే నెల 1 నుంచి ధరలను కేంద్ర ప్రభుత్వం వచ్చే అవకాశముందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రూ.25 నుంచి రూ.28 వరకు ధరలు పెరగొచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే దీనిపై కేంద్రం స్పందించి క్లారిటీ ఇచ్చింది.

**2 / 5**

పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే ప్రసక్తే లేదని, ప్రస్తుతం అలాంటి ప్రతిపాదన తమ వద్ద లేదని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వశాఖ తెలిపింది. ఇంధన ధరల పెంపుపై తక్షణ ప్రణాళికుల ఏమీ లేవని, పెట్రోల్, డీజిల్ నిల్వలు తగినంత పరిమాణంలో అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేసింది. దీని వల్ల వాహనదారులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, సరఫరా వ్యవస్థ స్థిరంగా ఉందని పేర్కొంది.

**3 / 5**

ఇక దేశీయ ఎల్పీజీ, పీఎన్‌జీ, సీఎన్‌జీ రవాణా సరఫరా కూడా 100 శాతం జరుగుతుందని, కమర్షియల్ గ్యాస్ సరఫరా కూడా 70 శాతం వరకు పునరుద్ధరించబడిందని కేంద్రం ఓ ప్రకటనలో తెలిపింది. హాస్పిటల్స్, విద్యాసంస్థలు, ఫార్మా, ఉక్కు, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ప్రాతిపదికన ఎల్పీజీ సరఫరా జరుగుతుందని క్లారిటీ ఇచ్చింది. 5 కేజీల సిలిండర్ వల్ల వలస కార్మికులకు ప్రయోజనం జరుగుతుందని పేర్కొంది.

**4 / 5**

అయితే ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం మొదలైనప్పటి నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయనే ప్రచారం జరుగుతోంది. అయితే ఏప్రిల్ 23వ తేదీన కేంద్రం స్పందిస్తూ.. ఆ వార్తలను కొట్టిపారేసింది. తాజాగా మరోసారి ఖండించగా.. కానీ హర్మూజ్ జలసంధి వద్ద సరుకు రవాణా నిలిచిపోడం, ముడి చమురు ధరలు పెరగడంతో.. దేశంలో ఇంధన ధరలు పెరగొచ్చనే ప్రచారం నడుస్తోంది.

## యూపీఐ పేమెంట్స్‌కు పిన్ అక్కర్లేదు.. ఫింగర్ ప్రింట్ ద్వారా చేయొచ్చు.. ఎనేబుల్ చేసుకోండిలా..?










ఇక నుంచి మీరు యూపీఐ పేమెంట్స్ చేయాలంటే పిన్ నెంబర్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేదు. తక్కువ మొత్తంలో చేసే లావాదేవీలకు కేవలం మీ ఫింగర్ ప్రింట్ ఎంటర్ చేస్తే సరిపోతుంది. లేదా ఫేస్ రికగ్నిషన్ విధానంలో పేమెంట్ చేయవచ్చు. ఈ మేరకు కొత్త ఫీచర్ వచ్చేసింది.

యూపీఐ చెల్లింపులు చేసేవారికి బిగ్ రిలీఫ్ దక్కింది. ఇప్పటివరకు యూపీఐ ట్రాన్సాక్షన్లను చేయాలంటే పిన్ అవసరం పడేది. యూపీఐ యాప్స్ ద్వారా డబ్బులు బదిలీ చేయాలన్నా, బ్యాలెన్స్ చెక్ చేయాలన్నా నాలుగు లేదా ఆరు అంకెల పిన్ ఎంటర్ చేయాల్సి వచ్చేది. కానీ ఇక నుంచి తక్కువ మొత్తంలో చేసే లావాదేవీలకు యూపీఐ పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేదు. కేవలం మీ బయోమెట్రిక్ అథెంటికేషన్ ద్వారా పేమెంట్స్ చేయవచ్చు.

**1 / 5**

మీ ఫోన్‌లో మీరు సెక్యూరిటీ కోసం ఫింగర్ ప్రింట్ లేదా ఫేస్ రికగ్నిషన్ సెట్ చేసుకుంటారు. వాటి ఆధారంగా మీరు పేమెంట్స్ చేయవచ్చు. రూ.5 వేల వరకు చేసే లావాదేవీలకు ఇది వర్తిస్తుంది. ఇప్పటివరకు రిసీవర్ బ్యాంక్ అకౌంట్, యూపీఐ నెంబర్ లేదా యూపీఐ ఐడీ సెలక్ట్ చేసుకున్నా అమౌంట్ ఎంటర్ చేయాలి. ఆ తర్వాత పిన్ నెంబర్ నమోదు చేస్తే పేమెంట్ కంప్లీట్ అయ్యేది.

**2 / 5**

ఇక నుంచి పిన్ నెంబర్ స్థానంలో మీ ఫింగర్ ప్రింట్ లేదా ఫేస్ రికగ్నిషన్ ధృవీకరించాల్సి ఉంటుంది. అనంతరం పేమెంట్ పూర్తవుతుంది. దీని వల్ల ట్రాన్సాక్షన్లు వేగంగా పూర్తవ్వడంతో పాటు సురక్షితంగా చేసుకోవచ్చు. యూపీఐ పిన్ వేరేవారికి తెలిసే ఛాన్స్ ఉంటుంది. దీని వల్ల మోసాలు జరగవచ్చు. అయితే మీ బయోమెట్రిక్స్‌ను ట్యాపరింగ్ చేయడం కష్టం. దీని వల్ల డిజిటల్ లావాదేవీలకు భద్రత ఉంటుంది.

**3 / 5**

ఇప్పుడు అన్ని యూపీఐ యాప్స్, బ్యాంకింగ్ యాప్స్‌లో ఈ సౌకర్యం అందుబాటులో వచ్చింది. మీరు యూపీఐ యాప్స్‌లోకి వెళ్లి మీ బ్యాంక్ అకౌంట్‌ను సెలక్ట్ చేసుకున్నాక బయోమెట్రిక్ వివరాల ఆధారంగా పేమెంట్స్ చేసే ఆప్షన్ ఎనేబుల్ చేసుకోవాలి. ప్రతీ బ్యాంక్ అకౌంట్‌కు ఈ సెట్టింగ్ ఆన్ చేసుకోవాలి. దీని వల్ల మీరు యూపీఐ విధానంలో పేమెంట్ చేసే సమయంలో మీ ఫింగర్ ప్రింట్ లేదా ముఖం చూపిస్తే సరిపోతుంది.

**4 / 5**

వ్యక్తిగత బదిలీలతో పాటు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పేమెంట్ చేయడం, ఆన్ లైన్ చెక్ అవుట్‌లతో పాటు అన్ని రకరాల యూపీఐ లావాదేవీలు చేయవచ్చు. రూ.5 వేల కంటే ఎక్కువ మొత్తంలో చెల్లించాలంటే యూపీఐ పిన్ అవసరమవుతుంది. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే బీమ్ యాప్‌తో పాటు బ్యాంకింగ్, ఇతర అన్ని యూపీఐ ప్లాట్‌ఫామ్స్‌లో ఈ ఆప్షన్ అందుబాటులోకి వచ్చింది.

# ఫెమినా బ్యూటీ అవార్డ్స్‌లో రియా మెరుపులు.. డ్రెస్ అదిరిందిగా!





అందాల భామ రియా చక్రవర్తి గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. కెరీర్ ఆరంభంలో విజేగా అలరించిన ఈ బ్యూటీ, ఆ తర్వాత వెండితెరపై తన మార్క్ చూపించింది. మధ్యలో కొన్ని వ్యక్తిగత ఒడిదుడుకులు ఎదురైనా, వాటన్నింటినీ దాటుకుని ఇప్పుడు మళ్ళీ గ్లామర్ ప్రపంచంలో ఫుల్ బిజీ అయిపోయింది. తాజాగా ఫెమినా బ్యూటీ అవార్డ్స్ కోసం రియా చేసుకున్న ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఆ మెస్మరైజింగ్ లుక్స్ మీకోసం.. జ్యూరీ డ్యూటీలో 'స్టైలిష్' ఎంట్రీ: రీసెంట్‌గా జరిగిన ఫెమినా బ్యూటీ అవార్డ్స్ వేడుకలో రియా చక్రవర్తి జ్యూరీ మెంబర్‌గా వ్యవహరించారు. ఈ విషయాన్ని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేస్తూ, "జ్యూరీ డ్యూటీని బాగా ఎంజాయ్ చేశాను" అంటూ పోస్ట్ పెట్టింది. అయితే ఆ పోస్ట్‌లో ఆమె ధరించిన డ్రెస్ చూసి నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. ఆమె గ్లామర్ చూస్తుంటే కళ్ళు తిప్పుకోవడం కష్టమే అనిపిస్తోంది. ఆ డ్రెస్ స్పెషాలిటీ ఏంటి?: ఈ ఈవెంట్ కోసం రియా 'ద లిటిల్ బ్లాక్ బౌ' అనే బ్రాండ్ నుండి వచ్చిన కస్టమ్ మేడ్ గౌనును ఎంచుకుంది. షాంపైన్ కలర్ టోన్‌లో ఉన్న ఈ డ్రెస్, ఆమె బాడీ లాంగ్వేజ్‌కు పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యింది. ఒక వైపు షోల్డర్ డ్రాప్ అయి ఉండి, పొరలు పొరలుగా ఉన్న ప్లీటింగ్ డిజైన్ ఆమెకు ఒక వెస్ట్రన్ ప్రిన్సెస్ లుక్ ఇచ్చింది. మోడరన్ అండ్ క్లాసిక్ స్టైల్‌ను ఈ డ్రెస్ పక్కాగా బ్యాలెన్స్ చేసింది. ఆభరణాలతో మరింత మెరుపు: ఇక కేవలం డ్రెస్ మాత్రమే కాదు, ఆమె ధరించిన జ్యువెలరీ కూడా హైలెట్ అని చెప్పాలి. ఇక ఇంట్రికేట్ డిజైన్ నగలతో రియా మరింత కలర్‌ఫుల్‌గా కనిపించింది. ఈ ఫోటోలలో ఆమె స్కిన్ టోన్ మరియు ఆ డ్రెస్ కలర్ కాంబినేషన్ చాలా రిచ్‌గా కనిపిస్తోంది. అందుకే ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'తూనీగ తూనీగ' నుండి నేటి వరకు: రియా సినీ ప్రయాణం 2012లో తెలుగు సినిమా 'తూనీగ తూనీగ'తో మొదలైన సంగతి తెలిసిందే. ఆ తర్వాత బాలీవుడ్‌లో 'మేరె డాడ్ కి మారుతి' వంటి సినిమాలతో మెప్పించింది. మధ్యలో కొన్ని వివాదాలు ఆమె కెరీర్‌పై ప్రభావం చూపినా, వాటన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొని మళ్ళీ స్ట్రాంగ్‌గా నిలబడింది. ఇక ఇప్పుడు తన కెరీర్‌పై పూర్తి ఫోకస్ పెట్టిన రియా, ఇలాంటి గ్లామరస్ ఫోటోషూట్స్‌తో ఫ్యాన్స్‌ను అలరిస్తూనే ఉంది. రియా చక్రవర్తి చేసిన ఈ లేటెస్ట్ ఫోటోషూట్ చూస్తుంటే, ఆమె తన సెకండ్ ఇన్నింగ్స్‌ను చాలా గ్రాండ్‌గా ప్లాన్ చేసుకున్నట్టు అర్థమవుతోంది. ద

డ్రెస్సింగ్ సెన్స్ దగ్గర నుండి కెమెరా ముందు ఇచ్చే పోజుల వరకు ప్రతిదీ పర్ఫెక్ట్‌గా ఉంది. మరి మీరు కూడా రియా అదరగొట్టిన ఈ ఫోటోలపై ఓ లుక్ వేయండి..



# సామ్ స్టన్నింగ్ లుక్.. మొదటి ఛాన్స్ గురించి చెబుతూ..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఎప్పుడూ తన స్టైల్ తో అందరినీ ఆశ్చర్యపరుస్తూనే ఉంటుంది. కేవలం వెండితెరపైనే కాకుండా, ఫ్యాషన్ ప్రపంచంలో కూడా ఆమె తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపుని తెచ్చుకుంది. లేటెస్ట్ గా 'ద నోడ్' మ్యాగజైన్ కవర్ పేజీ కోసం సమంత చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఇందులో ఆమె ధరించిన అవుట్‌ఫిట్, ఆమె మేకోవర్ చాలా డిఫరెంట్ గా ఉండటమే కాకుండా, సమంతలోని సరికొత్త ఎనర్జీని చూపిస్తోంది.

కేవలం గ్లామర్ మాత్రమే కాకుండా ఒక ప్రొఫెషనల్ మోడల్ తరహాలో ఆమె ఇచ్చిన పోజులు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. అయితే, ఈ ఫోటోషూట్‌తో పాటు తన కెరీర్ మొదలైన తొలినాళ్ల గురించి సమంత కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. చెన్నైలో ముగ్గురు పిల్లల్లో అందరికంటే చిన్నదైన సమంతకు అసలు నటనలోకి రావాలనే ఆలోచనే లేదట. కాలేజీ తర్వాత వచ్చిన ఒక చిన్న గ్యాప్‌లో సరదాగా మోడలింగ్ వైపు అడుగులు వేసి, అలా ఒక సినిమా ఆడిషన్‌కు వెళ్లి అనుకోకుండా హీరోయిన్ అయిపోయినట్లు ఆమె వెల్లడించింది. "ఒకవేళ ఛాన్స్ వస్తే ఒక ఏడాది పాటు సినిమాలు చేసి, మళ్ళీ చదువుకోవడానికి వెళ్లిపోవాలని అనుకున్నాను" అని సమంత చెప్పడం చూస్తుంటే, ఆమె జర్నీ ఎంత అన్ ఎక్స్పెక్టెడ్ గా సాగిందో అర్థమవుతోంది. ఈ ఫోటోషూట్‌లో సమంత ధరించిన వైట్ కలర్ డ్రెస్ ఆమె హెయిర్ స్టైల్ చాలా క్లాసీగా ఉన్నాయి. ఏ మాత్రం అతిగా అనిపించకుండా చాలా బ్యాలెన్స్‌డ్‌గా ఆమె ఈ లుక్‌ను క్యారీ చేసింది. ఫ్యాషన్ ప్రపంచంలో ఇలాంటి ప్రయోగాలు చేయడం సమంతకు కొత్తేమీ కాదు. గతంలో కూడా ఎన్నో నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ బ్రాండ్లకు ఆమె అంబాసిడర్‌గా వ్యవహరించింది.

ఇక ఈ మ్యాగజైన్ షూట్‌లో ఆమె చూపుతున్న కాన్ఫిడెన్స్ చూస్తుంటే, నటిగా మాత్రమే కాకుండా ఒక ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా ఆమె తనను తాను ఎంతగా మలుచుకుందో అర్థమవుతుంది. తన టీచర్లు తాను నటిని అవ్వడం చూసి అప్పట్లో కొంత నిరాశ చెందారని, బహుశా ఇప్పటికీ వారు అలాగే అనుకుంటుండవచ్చని సమంత నవ్వుతూ చెప్పుకొచ్చింది. అయితే తన జీవితంలో ఎదురైన ఒడిదుడుకులను ఎదుర్కోవడంలో ఈ ప్రొఫెషన్ తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని ఆమె అభిప్రాయపడింది.

కేవలం సినిమాలకే పరిమితం కాకుండా బ్యూటీ, వెల్‌నెస్, ఫ్యాషన్ స్పోర్ట్స్ వంటి రంగాల్లో కూడా ఆమె తన మార్క్ చూపిస్తోంది. ఈ డిఫరెంట్ ప్రయాణమే తనను నిరంతరం ఉత్సాహంగా ఉంచుతుందని ఆమె వెల్లడించింది. ఇక సమంత లేటెస్ట్ ఫోటోషూట్ ఆమె అభిమానులకు ఒక విజువల్ ట్రీట్ అని చెప్పాలి. సినిమాల్లో పవర్ ఫుల్ పాత్రలు చేస్తూనే, ఇలాంటి గ్లామరస్ షూట్స్ తో కూడా ఆమె తన క్రేజ్ ఏంటో నిరూపించుకుంటోంది. ప్రస్తుతం ఆమె నటిస్తున్న 'మా ఇంటి బంగారం' సినిమా మరికొన్ని రోజుల్లో రిలీజ్ కానుంది.




# బ్లాక్ అవుట్ ఫిట్ లో స్టార్ హీరో భార్య అందాలు..

టాలీవుడ్ భల్లాలదేవుడు రానా దగ్గుబాటి భార్యగా కంటే, తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు మిహీకా బజాజ్. సాధారణంగా స్టార్ హీరోల భార్యలు వెలుగులోకి రావడానికి అంతగా ఇష్టపడరు, కానీ మిహీకా మాత్రం తన అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్‌తో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా ఆమె ధరించిన ఒక బ్లాక్ అవుట్‌ఫిట్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తన గ్రేస్ మరియు స్టైల్‌తో మిహీకా నెటిజన్ల మనసు దోచుకుంటోంది. ఆ విశేషాలు చూద్దాం .. బ్లాక్ డ్రెస్‌లో మెరిసిపోతున్న సుందరి: రీసెంట్‌గా ఒక ఈవెంట్‌లో పాల్గొన్న మిహీకా, ఫ్లోర్-లెంగ్త్ బ్లాక్ హాల్టర్-నెక్ గౌనులో మెరిసిపోయారు. ఈ డ్రెస్‌లో ఆమె చూస్తుంటే ఒక ప్రొఫెషనల్ మోడల్‌లా కనిపిస్తున్నారంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.ఇక 2020న రానాను పెళ్లాడినప్పటి నుండి మిహీకా తన వ్యక్తిత్వాన్ని మరియు స్టైల్‌ను చాలా హుందాగా కాపాడుకుంటూ వస్తున్నారు. ఈ లేటెస్ట్ లుక్ ఆమె అందాన్ని మరింత రెట్టింపు చేసింది. అబ్బురపరిచే డిజైన్ మరియు స్టైల్: మిహీకా ధరించిన ఈ గౌను చాలా ప్రత్యేకంగా డిజైన్ చేయబడింది. డీప్ హార్ట్-షేప్ నెక్‌లైన్ మరియు హాల్టర్-నెక్ డిజైన్ ఆమె భుజాలను, రూపాన్ని హైలైట్ చేశాయి. ముఖ్యంగా నడుము భాగంలో ఉన్న రుచింగ్ స్టైల్ ఆ డ్రెస్‌కు ఒక క్లాసిక్ లుక్ ఇచ్చింది. తన స్లెండర్ ఫిగర్‌కు సరిగ్గా సరిపోయేలా ఈ అవుట్‌ఫిట్ ఉండటంతో, ఫ్యాషన్ ప్రియులు ఈ డిజైన్ గురించి తెగ ఆరా తీస్తున్నారు. థై-హై స్లిట్‌తో బోల్డ్ లుక్: ఈ డ్రెస్‌లో అందరినీ ఆకర్షించిన మరో ముఖ్యమైన అంశం 'థై-హై స్లిట్'. అంటే కాలు వరకు ఉండే పొడవైన డ్రెస్ మరియు అక్కడి నుండి కిందకు జాలువారుతున్న రఫ్ఫుల్స్ ఈ గౌనుకు ఒక డ్రామాటిక్ ఎఫెక్ట్‌ను ఇచ్చాయి. మోడ్రన్ టచ్‌తో పాటు ఎంతో ఎలిగెంట్‌గా కనిపిస్తున్న ఈ అవుట్‌ఫిట్‌లో మిహీకా కెమెరాలకు ఫోజులిచ్చిన తీరు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఫ్యాషన్ ఐకాన్‌గా మిహీకా: మిహీకా కేవలం రానా భార్యగానే కాకుండా, ఇంటీరియర్ డిజైనింగ్ మరియు ఈవెంట్ ప్లానింగ్ రంగంలో కూడా రాణిస్తున్నారు. అందుకే ఆమె ఫ్యాషన్ ఎంపికలు ఎప్పుడూ చాలా వెరైటీగా, కొత్తగా ఉంటాయి. గతంలో చీరకట్టులో ఎంతో సాంప్రదాయంగా కనిపించిన ఆమె, ఇప్పుడు వెస్ట్రన్ అవుట్‌ఫిట్‌లో కూడా అదే స్థాయిలో రాణిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. మొత్తానికి బ్లాక్ అవుట్‌ఫిట్‌లో మిహీకా దగ్గుబాటి ఇచ్చిన ఈ అదిరిపోయే లుక్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. తనకంటూ ఒక యూనిక్ స్టైల్‌ను క్రియేట్ చేసుకుంటూ, గ్లామర్ మరియు హుందాతనాన్ని బ్యాలెన్స్ చేయడంలో ఆమె సక్సెస్ అయ్యారు. ఇక దగ్గుబాటి ఫ్యాన్స్ కూడా తమ వదినమ్మ స్టైలిష్ లుక్ చూసి తెగ మురిసిపోతున్నారు.



# ఓవర్సీస్ లో 'పెద్ది' సంచలనం..

# ఫస్ట్ మూవీగా రికార్డ్..




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా దర్శకుడు బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తున్న భారీ చిత్రం పెద్ది విడుదలకు ముందే ఓవర్సీస్ మార్కెట్ లో సంచలనం సృష్టిస్తోంది. ముఖ్యంగా అమెరికా ప్రీమియర్ బుకింగ్స్ లో ఆ సినిమా చూపిస్తున్న జోరు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. విడుదలకు ఇంకా కొన్ని వారాలు ఉండగానే అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా, అతి తక్కువ సమయంలో భారీ స్థాయిలో టికెట్లు అమ్ముడవడం విశేషం. అమెరికాలో జూన్ 3న గ్రాండ్ ప్రీమియర్స్ కు ప్లాన్ చేసిన ఆ చిత్రానికి సంబంధించిన బుకింగ్స్ ప్రారంభమైన కేవలం 30 నిమిషాల్లో 50 వేల డాలర్లకు పైగా ప్రీ సేల్స్ నమోదయ్యాయి. నాలుగు గంటలు పూర్తయ్యేలోపే లక్ష డాలర్ల మార్క్ ను అందుకోవడం విశేషం. అత్యంత వేగంగా లక్ష టికెట్స్ సేల్ అయిన చిత్రంగా కూడా రికార్డు క్రియేట్ చేసింది పెద్ది చిత్రం. అయితే టాలీవుడ్ లో ఇటీవల విడుదలైన పలు భారీ చిత్రాల రికార్డులను బ్రేక్ చేస్తూ ఆ ఫీట్లు సాధించింది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ఓజీ, తారక్ దేవర, ప్రభాస్ సలార్ వంటి సినిమాల ప్రారంభ బుకింగ్స్ రికార్డులు పెద్ది బ్రేక్ చేసింది. ఓవర్సీస్ లో ఆ చిత్రాన్ని భారీ స్థాయిలో విడుదల చేయడానికి డిస్ట్రిబ్యూటర్లు కూడా స్పెషల్ ప్లాన్ ను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక నార్త్ అమెరికాలో 950కి పైగా షోలతో విడుదలకు ఏర్పాట్లు జరుగుతున్నాయని సమాచారం. బుకింగ్స్ ఓపెన్ అయిన వెంటనే అనేక ప్రాంతాల్లో సీట్లు స్పీడ్ గా ఫుల్ అవుతుండటంతో సినిమాపై అభిమానుల్లో ఆసక్తి ఏ రేంజ్ లో ఉందో క్లియర్ గా అర్థమవుతోంది. ముఖ్యంగా అమెరికాలో తెలుగు ప్రేక్షకులు చరణ్ మూవీపై భారీ అంచనాలు పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కూడా సినిమాకు మంచి బజ్ తీసుకొచ్చింది. ముఖ్యంగా రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన గ్లింప్స్ సోషల్ మీడియాలో భారీ రెస్పాన్స్ తెచ్చుకుంది. చరణ్ లుక్, మాస్ బాడీ లాంగ్వేజ్, విలేజ్ బ్యాక్ డ్రాప్ లో కనిపించిన యాక్షన్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చిత్రంలో ఎమోషన్స్ స్ట్రాంగ్ గా ఉండబోతున్నాయని, కొంతమంది రంగస్థలం తరహా ఎమోషనల్ కనెక్ట్ కనిపిస్తుందని అంచనా వేస్తున్నారు. పెద్ది చిత్రాన్ని స్పోర్ట్స్, యాక్షన్, ఎమోషన్ ఎంటర్టైనర్ గా దర్శకుడు బుచ్చిబాబు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆయన తెరకెక్కించిన ఉప్పెనలో ఎమోషన్స్ కు స్పెషల్ ఇంపార్టెన్స్ ఉండటంతో పెద్ది సినిమాపై కూడా అదే రేంజ్ లో అంచనాలు పెరిగాయి. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. భారీ ప్రొడక్షన్ వాల్యూస్ తో వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. ఇక త్వరలో థియేట్రికల్ ట్రైలర్ ను విడుదల చేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే గ్లింప్స్ తో భారీ హైప్ తెచ్చుకున్న చిత్రానికి సంబంధించిన ట్రైలర్ కూడా అంచనాలకు మించి ఉంటే, విడుదల సమయానికి ఓవర్సీస్ మార్కెట్ లో అడ్వాన్స్ బుకింగ్ లో భారీ వసూళ్లు నమోదయ్యే అవకాశం ఉందని అంతా అభిప్రాయపడుతున్నారు. మరేం జరుగుతుందో అంతా వేచి చూడాలి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com